# దివ్యప్రబంధత్రయి

కె.టి.యల్. నరసింహాచార్యులు



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# దివ్య ప్రబంధత్రయి

(తిరుమాల, అమలనాదిపిరాన్, కణ్ణినుణ్ శిఱుత్తామ్బు)

త్రయీసార వ్యాఖ్యాసమేతము


వ్యాఖ్యాత

**కె.టి.యల్. నరసింహాచార్యులు**

'శ్రీచరణరేణువు'



ప్రచురణ

**కార్యనిర్వహణాధికారి**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.**

**2009**

# DIVYA PRABANDHATRAYI

*Commentary*
**K.T.L. Narasimhacharyulu**

*Edited by*

**Mudivarthi Kondamacharyulu**

© All Rights Reserved

T T D Religious Publications Series No 373

First Edition 1990

Reprint 2009

Copies 2000

*Published by*
**K.V.Ramanachary,** I A.S ,
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati

*Printed at*
Tirumala Tirupati Devasthanams Press
Tirupati





# ముందు మాట

అజ్ఞానాంధకారం పటాపంచలయ్యేటట్లు భక్తిరూప జ్ఞానం అనుగ్రహించిన ఆళ్వారుల శ్రీసూక్తులే "దివ్య ప్రబంధత్రయి".

ద్వాదశాదిత్యులలాగా విరాజిల్లే ద్వాదశ సూరులలో తొండర డిప్పొడి యాళ్వారుల "తిరుమాల", తిరుప్పాణాళ్వారుల "అమల నాది పిరాన్", మధురకవి ఆళ్వారుల "కణ్ణినుణ్ శిఱుత్తాంబు" అనే ప్రబంధత్రయం శ్రీగోదాగ్రంథమాలా వ్యవస్థాపకులు శ్రీమాన్ కె.టి.ఎల్.నరసింహాచార్యుల వారు త్రయీసారమనే తమ లఘు వ్యాఖ్యతో ఎప్పుడో ప్రచురించారు. ఆ గ్రంథం బహు జనాదరణ పొందింది.

శ్రీనరసింహాచార్యులవారు సంస్కృతాంధ్ర ద్రావిడ భాషలలో గొప్ప విద్వాంసులు; రచయితలుగా, వ్యాఖ్యాతలుగా ప్రసిద్ధులు. వారు సర్వస్వామ్య సంకలితంగా తమ 'దివ్యప్రబంధత్రయి' తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి సమర్పించారు.

ఆళ్వారుల శ్రీసూక్తి మాధుర్యం ఎలాంటిదో భక్తులీ ప్రబంధ త్రయిలో చవిచూడగలుగుతారు. భక్తిరసభరితమైన ఈ పుస్తకం సర్వజన హృదయానంద సంధాయక మనడంలో సందేహం లేదు.

**తిరుమల తిరుపతి దేవస్థానముల స్వీయ ప్రచురణగా ప్రకాశిత మవుతున్న దివ్యప్రబంధత్రయి పాఠకుల మన్ననకు పాత్రం కాగలదని మా విశ్వాసం.**

**కార్యనిర్వహణాధికారి,**

**తి.తి.దేవస్థానములు, తిరుపతి.**

# మనవి

పా॥ పొయ్‌కైయార్ పూతత్తార్ పేయార్‌పుకళ్z మళిzశై
అయ్యనరుళ్ మారన్ శేరలర్‌కోన్, తుయ్యపట్ట
నాత నన్బర్‌తాళ్ తూళి నఱ్పాణన్ నల్‌కలియన్
ఈదివర్ తోత్తత్తడైవా మిఙ్గు.

పై పాశురమున శ్రీమహావిష్ణువు దశావతారములను బోలిన పదుగు రాళ్వారులు కలరు. ప్రప్రథములు పొయ్‌క పూతత్తప్పేయాళ్వారులు ముగ్గురకు ముదలాళ్వారులని వ్యవహారము. తిరుమళిశయాళ్వారులు భక్తిసారులు. నమ్మాళ్వారులే ప్రపన్న జనకూటస్థులగు శఠకోపదివ్యసూరి. కేరళ చక్రవర్తియై విరాజిల్లిన కులశేఖరాళ్వారులు భాగవతకులశేఖరులు. పెరియాళ్వారులే విష్ణుచిత్తులు; భక్తాఙ్ఘ్రిరేణువే తొండరడిప్పొడియాళ్వారులు. ఈ అష్టవసువులకు తిరుప్పాణాళ్వారులు, తిరుమంగయాళ్వారులు చేరిన పదుగురాళ్వారుల సంఖ్య పూర్తియగును.

వీరికి మధురకవియాళ్వారులను; ఆణ్డాళ్‌నుగూడ చేర్చినపుడు పన్నిద్దరాళ్వారు లగుదురు. మా ప్రచురణ ద్వాదశసూరి చరిత్రలో వీరి చరిత్రవైభవాదులు విస్తృతముగా కలవు.

ఇంతవరకు మేము పెరియాళ్వారుల తిరుప్పల్లాణ్డు, ఆణ్డాళ్ తిరుప్పావు, నాయ్చ్చియార్‌తిరుమొళి, తొణ్డరడిప్పొడియాళ్వారుల

తిరుప్పళ్ళియెళుచ్చి ప్రకటించినాము. ప్రపన్నగాయత్రి యగు ఇరామానుశ నూత్తందాదిని వెలువరించినాము. నమ్మాళ్వారుల తిరువాయ్మొళి$_z$ ప్రారంభించినాము. ఈ దివ్యప్రబంధము లన్నియు ఆళ్వారుల శ్రీసూక్తులను ఖచితముగా సంపూర్ణముగా నవగాహన చేసికొనుట కనువగు ప్రతిపదార్థవివరణ విశేషాదులతో నలంకృతములు. శ్రీచరణరేణు వను అల్పజ్ఞ డగు అకించను డొకడు శ్రీ భగవదాజ్ఞచే కేవల భగవత్ కైంకర్య బుద్ధితో నిష్ఠతో యేర్చికూర్చిన యీ లఘువ్యాఖ్యలు. ఇవి సులభ సుందరములై ఆళ్వారుల శ్రీసూక్తి మాధురిని విశ్వజనులకు బోధ పఱచునవిగా విరాజిల్లుచున్న వని సంప్రదాయజ్ఞు లగు పండితప్రవరుల ధారణ :

ప్రస్తుతగ్రంథ మగు నీదివ్యప్రబంధత్రయిలో వెలువడు కృతి త్రయముతో ఆళ్వారులలో ఆరుగుర దివ్యసూక్తులను శ్రీవైష్ణవ భక్తి ప్రపత్తి విభూషితు లగు భాగవతచూడామణులకు తేనెలూరు తేట తెలుగున రుచిచూపు సుకృతమునకు మేము నోచుకొన్నాము.

ఆళ్వారు అను పదమున 'ళ' ద్రవిడ భాషలో విశిష్టమగు ఉచ్చారణ గలది. దానికై యిందు 'ళ$_z$' వాడినాము. ఖను 'హ' గాను, 'క'ను 'గ'గాను, 'ట'ను 'ద'గాను సందర్భానుసారము పలుకవలెను.

శ్లో॥ భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాఙ్ఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్.

ఈ ప్రబంధత్రయిని స్వీయప్రచురణగా స్వీకరించి ప్రకాశ పఱచుచున్న తిరుమల తిరుపతి దేవస్థానములవారికి నా ధన్య వాదములు.

ఇట్లు,

కె. టి. ఎల్. నరసింహాచార్యులు,

వ్యవస్థాపక ప్రకాశకులు,

శ్రీగోదాగ్రంథమాల, ముసునూరు.

# పెరియవాచ్చాన్పిళ్ళై

శ్రీకృష్ణసూరిపాదాబ్జే ధరామి హృదయేఽనిశమ్,
యత్పదార్థానుసంధానాత్ వ్యాఖ్యేయం సముదీర్యతే.

ముముక్షు వగు శ్రీవైష్ణవునకు దివ్యప్రబంధాధ్యయన మత్యం తావశ్యకము. ఈ నాలాయిరప్రబంధసంహితకు సుబోధసుందర వ్యాఖ్యా సంతతి ననుగ్రహించినవారు స్వనామధన్యులు పెరియ వాచ్చాన్పిళ్ళై. వీరి ఆచార్యులు నంబిళ్ళై తిరువాయ్ మొళికి విశిష్ట వ్యాఖ్యాన మనుగ్రహించినవారు. ఏటికేత మెత్తుటవంటిది వీరి ఈ మహాకృషి. అగాధ మగు ద్రావిడ వేదసాగరమున మునుకలువేసి రహస్యార్థరత్నములను వెలికితీసి అధికారు లగు అర్థులకు అందించిన ఘనత ఈ మహావ్యాఖ్యాత కొక్కరికే దక్కును.

శ్రీమద్రామాయణమునకు కూడ తనిశ్లోకి యను విశిష్ట వ్యాఖ్యాన మనుగ్రహించి 95 సంవత్సరములు పూర్ణాయుస్సు ననుభవించి చేతనోజ్జీవనమునకై పాటుపడిన పరమకారుణికుడు ఈ మహర్షిపుంగవుడు.

తిరుమాలకర్త

# తొండరడిప్పొడి యాళ్వారులు

శ్రీరంగమున విప్రనారాయణు డను ద్విజోత్తముడు రంగనాథుని పుష్పమాలాకైంకర్యముతో సేవించుచుండెను. రూపజిత మన్మథు డగు నా యువకుని అప్పసెళ్లె యను నిద్దరు వేశ్యలు కాంచిరి. జ్యేష్ఠ అలివేది "ఈత డెంత గొప్ప విష్ణుభక్తుడో గదా" అని పలుకగా చెల్లెలు దేవదేవి "ఆరు మాసములలో ఈతని నాకొంగున ముడివేసికొందు" నని ప్రతిన బూనెను.

నిరస్తసమస్తభూషయై మహాభక్తురాలివలె అలివేది యాతని పరిచర్య చేయసాగెను. భగవత్కృపవలన తనకు శిష్యురాలుగా నంతటి మహా భక్తునిగూడ వశపఱచుకొనెను. స్త్రీలోలు డయిపోయిన యా భక్తుడు చివరకు రంగనికృపచే కన్నులు తెఱచి పశ్చాత్తప్తుడై రెండు దివ్యప్రబంధములు పాడెను. అవి :

1. "తిరుప్పళ్ళియెళుచ్చి" అను రంగనాథుని మేలుకొలుపు,

2. "తిరుమాల."

భక్తాంఘ్రిరేణు వను పేర నలరారు నీప్రవన్న చూడామణియే తొండరడిప్పొడి యాళ్వారులు.

అమలనాదిపిరాన్ కర్త

# తిరుప్పాణాళ్వారులు

వ్రీహిగుచ్ఛమున శ్రీరంగప్రాంతమున అవతరించిరీఆళ్వారులు. హరిభక్తిలో ప్రహ్లాదనారదాదుల తలపించుచు నీ బాలయోగి సంసారగంధ మెరుగక యుండెను. వీణాపాణియై దేవగానముచే రంగనాథుని సాక్షించుచు నాహారపానీయముల మాటకూడ తల పెట్టక సత్కాలక్షేపము చేయుచుండువారు. అంత్యజకులమున పెరిగిన తాను శ్రీరంగమున కాలు మోపరా దని తలచి జ్ఞానదృష్టితో రంగనాథుని దర్శించుచు అంతమాత్రముతోనే పులకిత శరీరు లగుచుండువారు.

లోకసారంగు డను అర్చకద్విజుడు స్వామివారికి కావేరి నుండి కలశతీర్థము తెచ్చుచు "పంచమా! తొలగిపొమ్ము"ని వారిని గద్దించి ఒక రాయి విసరెను. తనభక్తునకు తగిలిన దెబ్బతో తనకు మిగుల బాధ కలుగగా కరుణాంతరంగుడగు రంగడు నాటిరాత్రి అర్చకప్రముఖుని కలలో కానపించి తన వద్దకు తన యామహాభక్తుని రప్పింపు మని యాజ్ఞాపించెను.

తన కిష్టము లేకున్నను లోకసారంగుని భుజములపై నారోహించి ఆ యోగి స్వామిసన్నిధికి చేరెను. రంగనాథుడు దివ్యమంగళ విగ్రహముతో ప్రత్యక్షమాయెను. భువనమోహన మగు కస్తూరిరంగని సౌందర్యలావణ్యములను సేవించి ఆ[illegible]గి "అమలనాదిపిరాన్" అను పది పాశురముల ఈ దివ్యప్రబంధమును పాడిరి. కాననే వారుకూడ ద్వాదశ దివ్యసూరులలో నొకరుగా ప్రశస్తి గాంచిరి.

కణ్ణినుణ్ శిఱుత్తామ్బు కర్త

# మధురకవి ఆళ్వారులు

దక్షిణదేశమున జన్మించిన ఈ ద్విజశ్రేష్ఠుడు ఒకసారి ఉత్తర దేశ తీర్థయాత్ర చేయసాగెను. ఒకరాత్రి దక్షిణదిశగా నొకవింత తేజస్సు ఆయనకు కాన్పించెను. అక్కజముతో నాయన ఆ తేజస్సు కనుపించు దిక్కుకు పగటిపూటలందు ప్రయాణమై సాగిపోవసాగెను. కొంత కాలమునకు కురుకాపురికి చేరి ఆ మహాతేజస్సు ఆ పట్టణమున నవతరించిన నమ్మాళ్వారులదే అని గ్రహించెను. అప్పటినుండి ఆ మహామహునే తన యాచార్యునిగా భావించి ఘనముగా శుశ్రూష చేసెను. ఆళ్వారు లాయనకు తిరువాయ్‌మొళి మొదలగు తమ నాలుగు దివ్యప్రబంధముల నుపదేశించిరి.

భగవద్దర్శనరూపసారస్వతము ననుగ్రహించిన తన యాచార్యులపై నా భక్తుడు భక్తిప్రపత్తులను ప్రబోధించు కణ్ణినుణ్ శిఱుత్తామ్బు అను పదకొండు పాశురముల ప్రబంధము రచించెను. మధురమైన కవిత చెప్పినందున మధురకవి యనుపేరాయనకు రూఢమయ్యెను. దానిని నమ్మాళ్వారులకు నివేదించి ద్వాదశదివ్యసూరులలో ఈ కవికూడ ఒకరుగా పేరు నొంది చరితార్థులయిరి.

కాననే స్వామివద్ద తిరువాయ్‌మొళి సేవాకాలము (పారాయణము) నకు ముందు ఈ కణ్ణినుణ్‌శిఱుత్తామ్బు ననుసంధించుట సముదాచారమైనది.

# మనవి

~~~~~~

పా॥ పొయ్‌కై యార్ పూతత్తార్ పేయార్‌పుకళ్$_z$ మళి$_z$శై
అయ్యనరుళ్ మాఱన్ శేరలర్‌కోన్, తుయ్యపట్ట
నాత నన్పుర్‌తాళ్ తూళి నఱ్పాణన్ నల్‌కలియన్
ఈతివర్ తో త్త త్తడై వా మిఙ్గు.

పై పాశురమున శ్రీమహావిష్ణువు దశావతారములను బోలిన పదుగు రాళ్వారులు కలరు. ప్రప్రథములు పొయ్‌క పూతత్తప్పేయాళ్వారులు ముగ్గురకు ముదలాళ్వారులని వ్యవహారము. తిరుమళిశయాళ్వారులు భక్తిసారులు. నమ్మాళ్వారులే ప్రపన్న జనకూటస్థులగు శఠకోపదివ్యసూరి. కేరళ చక్రవర్తియై విరాజిల్లిన కులశేఖరాళ్వారులు భాగవతకులశేఖరులు. పెరియాళ్వారులే విష్ణుచిత్తులు; భక్తాఙ్ఘ్రిరేణువే తొండరడిప్పొడియాళ్వారులు. ఈ అష్టవసువులకు తిరుప్పాణాళ్వారులు, తిరుమంగయాళ్వారులు చేరగ పదుగురాళ్వారుల సంఖ్య పూర్తియగును.

వీరికి మధురకవియాళ్వారులను; ఆణ్డాళ్‌నుగూడ చేర్చినపుడు పన్నిద్దరాళ్వారు లగుదురు. మా ప్రచురణ ద్వాదశసూరి చరిత్రలో వీరి చరిత్రవైభవాదులు విస్తృతముగా కలవు.

ఇంతవరకు మేము పెరియాళ్వారుల తిరుప్పల్లాణ్డు, ఆణ్డాళ్ తిరుప్పావు, నాయ్‌చ్చియార్‌తిరుమొళి, తొణ్డరడిప్పొడియాళ్వారుల
~~~~~~

తిరుప్పళ్ళియెళుచ్చి ప్రకటించినాము. ప్రపన్నగాయత్రి యగు ఇరామానుశ నూత్తందాదిని వెలువరించినాము. నమ్మాళ్వారుల తిరువాయ్మొళి$_{z}$ ప్రారంభించినాము. ఈ దివ్యప్రబంధము లన్నియు ఆళ్వారుల శ్రీసూక్తులను ఖచితముగా సంపూర్ణముగా నవగాహన చేసికొనుట కనువగు ప్రతిపదార్థవివరణ విశేషాదులతో సలంకృతములు. శ్రీచరణరేణు వను అల్పజ్ఞు డగు అకించను డొకడు శ్రీ భగవద్దాసుచే కేవల భగవత్ కైంకర్య బుద్ధితో నిష్ఠతో యేర్చికూర్చిన యీ లఘువ్యాఖ్యలు. ఇవి సులభ సుందరములై ఆళ్వారుల శ్రీసూక్తి మాధురిని విశ్వజనులకు బోధ పఱచునవిగా విరాజిల్లుచున్న వని సంప్రదాయజ్ఞు లగు పండితప్రవరుల ధారణ !

ప్రస్తుతగ్రంథ మగు నీదివ్యప్రబంధత్రయిలో వెలువడు కృతి త్రయముతో ఆళ్వారులలో ఆరుగుర దివ్యసూక్తులను శ్రీవైష్ణవ భక్తి ప్రపత్తి విభూషితు లగు భాగవతచూడామణులకు తేనెలూరు తేట తెలుగున రుచిచూపు సుకృతమునకు మేము నోచుకొన్నాము.

ఆళ్వారు అనుపదమున 'ళ' ద్రవిడభాషలో విశిష్టమగు ఉచ్చారణ గలది. దానికై యిందు 'ళ$_{z}$' వాడినాము. [illegible]ను 'హ' గాను, 'క'ను 'గ'గాను, 'ట'ను 'డ'గాను సందర్భానుసారము పలుకవలెను.

శ్లో॥ భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాఙ్ఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్.

ఈ ప్రబంధత్రయిని స్వీయప్రచురణగా స్వీకరించి ప్రకాశ పఱచుచున్న తిరుమల తిరుపతి దేవస్థానములవారికి నా ధన్య వాదములు.

ఇట్లు,

కె. టి. ఎల్. నరసింహాచార్యులు,

వ్యవస్థాపక ప్రకాశకులు,

శ్రీగోదాగ్రంథమాల, ముసునూరు.

# పెరియవాచ్చాన్పిళ్ళై

శ్రీకృష్ణసూరిపాదాబ్జే ధరామి హృదయేఽనిశమ్,
యత్పదార్థానుసంధానాత్ వ్యాఖ్యేయం సముదీర్యతే.

ముముక్షు వగు శ్రీవైష్ణవునకు దివ్యప్రబంధాధ్యయన మత్యంతావశ్యకము. ఈ నాలాయిరప్రబంధసంహితకు సుబోధసుందర వ్యాఖ్యా సంతతి ననుగ్రహించినవారు స్వనామధన్యులు పెరియవాచ్చాన్పిళ్ళై. వీరి ఆచార్యులు నంబిళ్ళై తిరువాయ్మొళికి విశిష్ట వ్యాఖ్యాన మనుగ్రహించినవారు. ఏటికేతమెత్తుటవంటిది వీరి ఈ మహాకృషి. అగాధ మగు ద్రావిడ వేదసాగరమున మునుకలువేసి రహస్యార్థరత్నములను వెలికితీసి అధికారు లగు అర్థులకు అందించిన ఘనత ఈ మహావ్యాఖ్యాత కొక్కరికే దక్కును.

శ్రీమద్రామాయణమునకు కూడ తనిశ్లోకీ యను విశిష్ట వ్యాఖ్యాన మనుగ్రహించి ౯౫ సంవత్సరములు పూర్ణాయుస్సు ననుభవించి చేతనోజ్జీవనమునకై పాటుపడిన పరమకారుణికుడు ఈ మహర్షిపుంగవుడు.

## తిరుమాలకర్త

# తొండరడిప్పొడి యాళ్వారులు

శ్రీరంగమున విప్రనారాయణు డను ద్విజోత్తముడు రంగనాథుని పుష్పమాలాకైంకర్యముతో సేవించుచుండెను. రూపజిత మన్మథు డగు నా యువకుని అక్కచెల్లెండ్రగు నిద్దరు వేశ్యలు కాంచిరి. జ్యేష్ఠ అలివేణి "ఈత డెంత గొప్ప విష్ణుభక్తుడో గదా" అని పలుకగా చెల్లెలు దేవదేవి "ఆరు మాసములలో ఈతని నాకొంగున ముడివేసికొందు" నని ప్రతిన బూనెను.

నిరస్తసమస్తభూషయై మహాభక్తురాలివలె అలివేణి యాతని పరిచర్య చేయసాగెను. భగవత్కృప తనకు తోడుకాగా నంతటి మహా భక్తునిగూడ వశపరచుకొనెను. స్త్రీలోలు డయిపోయిన యా భక్తుడు చివరకు రంగనికృపచే కన్నులు తెరచి పశ్చాత్తప్తుడై రెండు దివ్యప్రబంధములు పాడెను. అవి :

1. "తిరుప్పళ్ళియెళుచ్చి" అను రంగనాథుని మేలుకొలుపు,

2. "తిరుమాల."

భక్తాంఘ్రిరేణు వను పేర నలరారు నీప్రపన్న చూడామణియే తొండరడిప్పొడి యాళ్వారులు.

# అమలనాదిపిరాన్ కర్త

# తిరుప్పాణాళ్వారులు

వ్రీహిగుచ్ఛమున శ్రీరంగప్రాంతమున అవతరించి ఈఆళ్వారులు. హరిభక్తిలో ప్రహ్లాదనారదాదుల తలపించుచు నీ బాలయోగి సంసారగంధ మెరుగక యుండెను. వీణాపాణియై దేవగానముచే రంగనాథుని సొక్కించుచు నాహారపానీయముల మాటకూడ తల పెట్టక సత్కాలక్షేపము చేయుచుండువారు. అంత్యజకులమున పెరిగిన తాను శ్రీరంగమున కాలు మోపరా దని తలచి జ్ఞానదృష్టితో రంగనాథుని దర్శించుచు ఆంశమాత్రముతోనే పులకిత శరీరు లగుచుండువారు.

లోకసారంగు డను అర్చకద్విజుడు స్వామివారికి కావేరి మండి కలశతీర్థము తెచ్చుచు "వంచమా! తొలగిపొమ్మ"ని వారిని గద్దించి ఒక రాయి విసరెను. తనభక్తునకు తగిలిన దెబ్బతో తనకు మిగుల బాధ కలుగగా కరుణాంతరంగుడగు రంగడు నాటిరాత్రి అర్చకప్రముఖుని కలలో కానుపించి తన వద్దకు తన యామహాభక్తుని రప్పింపు మని యాజ్ఞాపించెను.

తన కిష్టము లేకున్నను లోకసారంగుని భుజములపై నారోహించి ఆయోగి స్వామిసన్నిధికి చేరెను. రంగనాథుడు దివ్య మంగళ విగ్రహముతో ప్రత్యక్షమాయెను. భువనమోహన మగు కస్తూరిరంగని సౌందర్యలావణ్యములను సేవించి ఆయోగి "అమలనాదిపిరాన్" అను పది పాశురముల ఈ దివ్యప్రబంధమును పాడిరి. కాననే వారుకూడ ద్వాదశ దివ్యసూరులలో నొకరుగా ప్రశస్తి గాంచిరి.

## కణ్ణినుణ్ శిఱుత్తామ్బు కర్త

# మధురకవి ఆళ్వారులు

దక్షిణదేశమున జన్మించిన ఈ ద్విజశ్రేష్ఠుడు ఒకసారి ఉత్తర దేశ తీర్థయాత్ర చేయసాగెను. ఒకరాత్రి దక్షిణదిశగా నొకవింత తేజస్సు ఆయనకు కాన్పించెను. అక్కజముతో నాయన ఆ తేజస్సు కనుపించు దిక్కుకు పగటిపూటలందు ప్రయాణమై సాగిపోవసాగెను. కొంత కాలమునకు కురుకాపురికి చేరి ఆ మహాతేజస్సు ఆ పట్టణమున నవతరించిన నమ్మాళ్వారులదే అని గ్రహించెను. అప్పటినుండి ఆ మహామహునే తన యాచార్యునిగా భావించి ఘనముగా శుశ్రూష చేసెను. ఆళ్వారు లాయనకు తిరువాయ్మొళి మొదలగు తమ నాలుగు దివ్యప్రబంధముల నుపదేశించిరి.

భగవద్దర్శనరూపసారస్వతము ననుగ్రహించిన తన యాచార్యులపై నా భక్తుడు భక్తిప్రపత్తులను ప్రబోధించు కణ్ణినుణ్ శిఱుత్తామ్బు అను పదకొండు పాశురముల ప్రబంధము రచించెను. మధురమైన కవిత చెప్పినందున మధురకవి యనుపేరాయనకు రూఢమయ్యెను. దానిని నమ్మాళ్వారులకు నివేదించి ద్వాదశదివ్యసూరులలో ఈ కవికూడ ఒకరుగా పేరు నొంది చరితార్థు లయిరి.

కాననే స్వామివద్ద తిరువాయ్మొళి సేవాకాలము (పారాయణము) నకు ముందు ఈ కణ్ణినుణ్ శిఱుత్తామ్బు ననుసంధించుట సముదాచార మైనది.

నికి, అళ్-దాస్యము, శెయ్యాతే-చేయక, పుఱమ్-వెలుపలి, శువర్ -గోడ(దేహము)కు, కోలమ్-అలంకారము, శెయ్తు-చేసి, పుళ్-పక్షులు, కవ్వ-పొడిచి (తినునట్లు), కిడక్కిన్ఱీరే-(అన్యాయముగ) చెడిపోవుచున్నారే!

వివ: ఈ గ్రంథకర్త తొండరడిప్పొడి ఆళ్వారులు లౌకికుల కిట్లుపదేశించుచున్నారు—"అయ్యో, నీటిబుడగవలె క్షణభంగుర మగు నీ శరీరమును రక్షించుట కెన్ని పాట్లు పడుచున్నారయ్యా మీరు! పరుల యెడల క్రౌర్యవర్తనమునే దీనికి లోపలి గోడగా గట్టినారు. మోక్షమునకు బద్ధవిరోధి యైన అజ్ఞానమును కవచముగా దాల్చినారు. వెలుపలి ప్రాకారము క్షీణతాస్వభావము గల శరీరము. ఇది మట్టిలో కలియు కాలమును మీరు తెలిసికొన జాలకున్నారు గదా!"

విశే: "కృష్ణం-ధర్మం సనాతనమ్"
సనాతన ధర్మస్వరూపియే శ్రీకృష్ణుడు అనునట్లుగను—

శ్రీరఙ్గమఙ్గళమణిం కరుణానివాసం
శ్రీవేంకటాద్రిశిఖరాలయ కాలమేఘమ్,
శ్రీహస్తిశైల శిఖరోజ్జ్వలపారిజాతం
శ్రీశం నమామి శిరసా యదుశైలదీపమ్."

"కరుణావరుణాలయు డగు నాస్వామి శ్రీరంగధామమున సర్వమంగళకర మగు మణిగను, శ్రీవేంకటాద్రిశిఖరాలయమున కాలమేఘముగను, శ్రీహస్తిశైలశిఖరమున నుజ్జ్వలపారిజాతముగను, యాదవాచలమున రత్నదీపముగను ఏకశిఖ యయ్యు చతుశ్శిఖలుగ వెలుగుచు—పై నాల్గుదివ్యదేశములందును దక్షిణభారత

మున కలంకారమై వెలుగొందుచున్నాడు" అప్పట్టి ప్రసిద్ధుడుమ ధర్మస్వరూపుడును అగు మన శ్రీరంగనాథునికి దాస్యము చేయక వెలుపలిగోడ యైన దేహమును అలంకరించి వక్షులు పాడిచి తిను వట్టుచేసి వ్యర్థముగ నశించిపోవుచున్నారే!"

7. పులై యఱ మాకి నిన్ఱ పుత్తొడు శమణమెల్లామ్,
కలై యఱ క్కత్త మాన్దర్ కాణ్బరో కేట్పరోతాన్,
తలై యఱు ప్పణ్డు శాలేన్ శత్తియమ్ కాణ్మిన్ అయ్యా,
శిలై యినా లిలఙ్గై శెత్త తేవనే తేవనావాన్.

టీక: కలై-(స్మృతీతిహాసపురాణాది) గ్రంథములను, అఱ క్కత్త-చక్కగా అభ్యసించిన, మాన్దర్-(జ్ఞాను లగు) మానవులు, పులై+అఱమ్=నీచధర్మమై, ఆకి-(వైదికధర్మవిరుద్ధము) అయి, నిన్ఱ-(ప్రాచీనముగా) ఉన్న, పుత్తమ్+ఒడు-బుద్ధ(బౌద్ధమత) ముతో, శమణమ్-క్షపణ (మత)మును, ఎల్లామ్-(ఇతరములు) అన్నియు, కాణ్బరో-(మనస్సుతో) చూతురో (శోధింతురో) (లేక), కేట్పరో-(చెవియొగ్గి) విందురో (అద ట్లుండనిండు), తలై-నాతల, అఱుప్పణ్డుమ్-ఛేదింపబడినను, శాలేన్-(నేను) దాసమ, అయ్యా-అయ్యలారా, శత్తియమ్-(ఈప్రత్యక్ష) సత్య (ప్రమాణ)మును, కాణ్మిన్=కాంచుడు, శిలై యినాల్-వింటి చేత, ఇలఙ్గై-లంకను, శెత్త-జయించిన, తేవనే-దేవు(శ్రీరాము) డే, తేవన్-దేవు(ఆశ్రయణీయు)డు, ఆవాన్-అగువాడు.

వివ: అనంతశాస్త్రములను క్షుణ్ణముగ అభ్యసించిన కూరేశుల వంటివారు పురాతనములైనను వైదికధర్మవిరుద్ధము లగు బౌద్ధక్షపణాదులగు నీచమతములను మనస్సుతో శోధింతురో

లేక చెవులతో విందురో దానిమాట యట్లుండనిండు. ఇప్పుడు వారల తెగ[వేసినను నేను చావను. స్వాములారా! ఈ [పత్యక్ష[పమాణము చూడుడు. వింటిచే లంకానగరమును జయించినట్టి మహా[పతాప శాలియు సత్యధర్మశీలియు అగు శ్రీరామచం[ద్రుడే మన కా[శయ డియుడు సుడీ॥

8. వెఱుప్పొడు శముణర్ ముణ్డర్ విఠియిల్ శాక్కియర్‌కళ్,
నిన్పాల్,
పొఱు వ్వరియనకళ్ పేశిల్ పోవతే నో యతాకి,
కుఱిప్పమ క్కడై యు మాకిల్ కూడుమేల్ తలై యైయాజ్ఞే
అఱువ్వతే కరుమమ్ కణ్డాయ్ అరఙ్గమానకరుళానే.

టీక ! అరఙ్గమానకరుళానే-(శ[తునిరాసమునకై) శ్రీరంగమున వవ్వళించిన స్వామీ, వెఱుప్పొడు-(భగవద్విషయమును) తిరస్కరించు, శమణర్-క్షపణు(జైను)లను, ముణ్డర్-(తలలు బోడియైన) శైవులను, విఠి+ఇల్-(భగవదనుభవ) భాగ్యము లేని, శాక్కియర్‌కళ్-శాక్య(బౌద్ధ)లును, నిన్పాల్-నీ విషయమున, పొఱువ్వ+అరియనకళ్ - సహింపరానట్టివి (మాటలను), పేశిల్= పల్కినచో (సాత్త్వికుడు), అతువే-అ(తనస్వామి)నిందయే, నోయ్ +అతు+ఆకి-వ్యాధి యయి, పోవతు - చనిపోవును (శ[తువులు నశించునట్లు), ఎనక్కు-నాకు, కుఱిప్ప+అడైయుమ్+ఆకిల్ - గురి తగిలి, కూడుమ్+ఏల్-అవకాశము కల్గినచో, ఆజ్ఞే - (భగవ న్నిందచేసిన) చోటుననే, తలైయై-(వారి) తలలను, అఱువ్వతే- నరకుటయే, కరుమమ్+కణ్డాయ్ = (నా)కర్మము (క ర్తవ్యము) సుడీ.

వివ: శ్రీరంగనాథా! భగవద్విషయవిముఖు లగు శైవబౌద్ధ క్షపణకాదులు నీ విషయమున అపహ్యమైన నిందావార్తలు పల్కినచో నీభక్తుడగు సాత్త్వికుడు వెంటనే అంటువ్యాధి సోకిన ట్లయి తత్క్షణమే అవి భరింపలేక అసువులు వదలును. అట్లుకాక నీ విరోధులు వాచేతి కందు నవకాశమును బలమును లభించినచో భగవంతుని దూషించినవారి తలలను తెగనరుకుటయే నా కర్తవ్యముగా భావింతును సుమా!

8. మత్తు మోర్ తెయ్వ ముణ్డే మతియిలా మానిడఙ్గాళ్!
ఉత్తపో తణ్డి నీఙ్గ ళొరువ నెన్నుణరమాట్టీర్,
అత్త మేలొన్ఱఱియీ రవనై యల్లాల్ తెయ్వ మిల్లై,
కత్తిన మ్మేయ్ త్త వెన్దై కళ్zలిడై పణిమినీరే.

టీక: మతి+ఇలా-(తత్త్వ)జ్ఞానము లేని, మానిడఙ్గాళ్-మానిసులారా, మత్తుమ్-(నేను నిరూపించువానిని)తప్ప, ఓర్-(వేరు)ఒక, తెయ్వమ్ - (పర)దైవము. ఉణ్డే-కలదా?, ఉత్తపో తు+అణ్డి-(మీదేవతలు రావణాదుల చేతులలో)చిక్కినపుడు తప్ప, ఒరువన్-ఒక (సర్వేశ్వరు) (ఉన్నాడు)డు, ఎన్ను-అని, ఉణర మాట్టీర్-(మీరు)తెలిసికొనజాలరు, అత్తమ్-(లోగడనుండు) నిజమైన వస్తువును, ఒన్ఱు-ఒకటి(కొంచెము)అయినను, అఱియార్-తెలిసికొనలేరు, అవనై+అల్లాల్=వానిని తప్ప, తెయ్వమ్-(ఆశ్రయణీయ)దైవము, ఇల్లై-(వేరు)లేదు (కాన), నీర్=మీరు, కన్ఱు+ఇనమ్-లేదూడలగుంపును, మేయ్ త్త - మేపినవాడును, ఎన్దై-మనకు స్వామియు నగు వాని (కృష్ణుని)యొక్క, కళ్zల్+ఇడై-(శ్రీ)చరణయుగళిని, పణిమిన్-ఆశ్రయింపుడి.

వివ: శాస్త్రజ్ఞానహీనులారా, నేమ నిర్ణయించునది తప్ప వేరు పరదేవత లేదు. మీరు కొలుచునట్టి క్షుద్రదేవతలు రావణాది మహా క్రూర రాక్షసులచేతికి చిక్కినపుడు గాని నాబోధలోని సత్యము మీ తలకెక్కదు. మా శ్రీమన్నారాయణుడు తప్ప వేరు పరదైవము లేదు. కాన మీరు దూడలను మేపు ఆ గోపాలబాలుని శ్రీచరణ యుగళిని మాత్రమే కొలిచి తరింపుడు.

విశే: అనంతకల్యాణ గుణాకరు డగు మన కృష్ణస్వామి మహిమాతిశయ మెట్టిదో యీ శ్లోకమున తిలకించి యానంద పులకితుల మగుదముగాక!

శ్లో॥ క స్త్వం బాలః బలానుజః, కిమిహ తే? మన్మందిరాశంకయా;
యుక్తం తన్నవనీతపాత్రవివరే హస్తం కిమర్థం న్యసేః?
మాతః కంచన వత్సకం మృగయితుం మాగా విషాదం క్షణాత్;
ఇత్యేవం వరవల్లవీకృతవచః కృష్ణస్య పుష్ణాతు వః.

నవనీతచోరు డొక యింట దూరి పాలదుత్తలు వరిశోధించుచు నొకప్రౌఢ చేతికి చిక్కినాడు. అపు డాగోపికకును ఈ గోపాలునకును జరిగిన మధురసంభాషణ మిది.

గోపిక: బాలకా, నీ వెవరవు? ఒంటరిగా ఇచ్చట నేల యున్నావు?

గోపాలుడు: నేనా? నేను-నేనూ బలరాముని తమ్ముడను.

గోపిక: అయిన ఇచటి కేల వచ్చినావు?

గోపాలుడు: నా యిల్లనుకొని పొరబడి యిందు జొచ్చినాను.

గోపిక: సరే. అది సరే కాని వెన్నముంతలో చేయి యేల దూర్చినావు?

గోపాలుడు: తల్లీ, గోవులను మేపుచుండగా నాదూడయొకటి తప్పించుకొని యెటో పోయినది. దానిని వెదుక వచ్చినాము. క్షణములో వెళ్ళిపోయెదము. భయపడకుము. ఈ పసివానిపై కోపింపదగునా?

ఇట్లు ముగ్ధమోహనముగా నేర్పుతో కట్టుకథ అల్లి సమాధాన మిచ్చు గోపీజనవల్లభుని శ్రీచరణరేణువులు మనలను సదా పాలించుగాక!

10. నాట్టినాన్ తెయ్వ మెజ్ఞామ్ నల్లతో రరుళ్ తన్నాలే,
కాట్టినాన్ తిరువరఙ్గ ముయ్యవ ర్కుయ్యుమ్ వణ్ణమ్,
కేట్టిరే నమ్బిమీర్ కాళ్! కెరుడవాకనను నిఱ్క,
చ్చేట్టైతన్ మడియకత్తు చ్చెల్వమ్ పార్ త్తిరుక్కిన్ఱీరే.

టీక:— (రజస్తమోగుణవంతులకు) ఎజ్ఞామ్ – ఎల్లెడలను, తెయ్వమ్ – గణపతి గంగానమ్మ మొదలగు తామసదేవతలను, నాట్టినాన్ – నాటిన (నిలిపిన) వాడా, ఉయ్యవర్కు – ఉజ్జీవింపదలచిన వారికి, నల్లతు – మంచిదై (విలక్షణమై), ఓర్ – అద్వితీయమగు, అరుళ్ తన్నాలే – కృపచేత, తిరువరఙ్గమ్ – శ్రీరంగము, కాట్టినాన్ – చూపి (కటాక్షించి) నాడు, నమ్బిమీర్ కాళ్ – (భగవద్వ్యతిరిక్తవిషయ లాభమున) పూర్ణులైనవారా, కేట్టిరే – (మాయమాటలు) వింటిరా? కెరుడ వాకనన్ – గరుడవాహనుడు (విష్ణువు), నిఱ్క – ఉండగా, చేట్టైతన్ మడియకత్తు – గంగానమ్మవద్దనుండు, శెల్వమ్ – సంపదను, పార్ త్తు – చూచు (కైకొను) లకు, ఇరుక్కిన్ఱీరే – అపేక్షించుచున్నారే!

వివ: సర్వేశ్వరుడు రాజస తామసులకుగాను గణపతి గంగానమ్మ మొదలగు దేవతలను సృష్టించెను. ఉజ్జీవింపదలచిన వారికి మంచి కృపచే శ్రీరంగాది క్షేత్రములను నిర్మించెను. గరుడవాహనుడైన గొప్ప దేవుడుండగా నీచదేవత గంగానమ్మను కొలుచు మీరెంత మూర్ఖులు!

11. ఒరువిల్లా లోఙ్గా మున్నీరడై త్తులగజ్ఞ ఉయ్య
తెరువిలే యరక్క ర్కోనై చ్చెత్త నమ్ శేవకనార్,
మరువియ పెరియకోయిల్ మతిళ్ తిరువరఙ్గ మెన్నా,
కరువిలే తిరువిలాతీర్! కాలత్తై క్కళి క్కిన్రీరే.

టీక: ఒరువిల్లాల్ = ఒక(సామాన్య మగు) వింటితో, ఓఙ్గా = పొంగునట్టి, మునీ+నీర్=(ఏటినీరు, ఊటనీరు, వాన నీరు అను త్రివిధ) జలములు గల సముద్రమును, అడైత్తు = (కొండలచే ఆనకట్ట)కట్టి, ఉలకఙ్గళ్ = లోకములు, ఉయ్య = ఉజ్జీవించునట్లు, తెరువిలే = ధర్మయుద్ధమున, అరక్కర్కోనై = రాక్షసరాజు (రావణు)ని, శెత్త = జయించినవాడై, నమ్+శేవకనార్ = (ఆశ్రితులగు) మనకు సేవ్యుడగు రంగనాథుడు, మరువియ = మనస్సంతోషముతో, పెరియకోయిల్ = పెద్దకోవెలయను పేరు గలిగి, మతిళ్ = (పొడవగు) ప్రాకారము గల, తిరువరఙ్గమ్=శ్రీరంగము, ఎన్నా = అని పలుకనివారై, కరువిల్ = గర్భమున గూడ, తిరు+ఇలాతీర్ = భగవత్కటాక్షము లేనివారై, కాలత్తై = (మీమంచి) కాలమును, కళి క్కిన్నీరే = వమ్ము చేసికొనుచున్నారే!

వివ: ఒక వింటిచే ఉప్పొంగు సముద్రమును బంధించి సర్వులను జీవించునట్లు ధర్మయుద్ధమున రావణుని గెల్చి

నాడు గదా శ్రీరామచంద్రుడు! ఆయనయే భక్తవరాధీనుడై శ్రీరంగమున పరమానందముతో విరాజిల్లుచున్నాడు. తన్నిత్య నివాసముచే పెద్దకోవెల యను బిరుదు బొందిన సప్తప్రాకారావృత మగు శ్రీరంగమును నోరార పలుకనైన పలుక జాలరే మీరు. మీ కడుపు చీల్చి చూచినను భగవత్కటాక్షము మందునకైనను కను పించదు గదా. అయ్యో! మీ కాలము ఎంత వ్యర్థముగ గడపివేయు చున్నారు!

12. నమనుమ్ ముత్ కలమమ్ పేశ నరకిల్ నిన్రార్‌కళ్ కేట్క,
నరకమే శువర్‌క మాకుమ్ నామజ్గళుడై యనమ్బి,
అవనతూ రరజ్గ మెన్రా తయర్‌త్తువీళ్ న్దళియ మాన్దర్
కవలైయుళ్ పడుకిన్రారె న్రతనుక్కే కవల్‌కిన్రేనే.

టీక: నమమమ్-యముడును, ముత్కలనుమ్-ముద్గలుడును, పేశ-సంభాషించుచుండగా (దానిని), నరకిల్-నరక మున, నిన్రార్ కళ్-ఉన్నవారు, కేట్క-వినగ (అందుచే), నర కమే-ఆ నరకము గూడ, శువర్‌కమ్+ఆకుమ్-స్వర్గసుఖము నిచ్చు నట్టి దగు, నామజ్గళ్+ఉడైయ-నామములు గలవా డగుటచే, నమ్బి-పరిపూర్ణుడు (గానున్నాడు) (ఇట్లుండ), అళియ-దుర్లభ మైన, మాన్దర్-మనుష్యజన్మ మందినవారు, అవనతు-(సర్వేశ్వ రుడు నివసించు), ఊర్-ఊరు, అరజ్గమ్+ఎన్నాతు - శ్రీరంగము అని పలుకకుండ, అయర్‌త్తు-(వాని నామములు)మరచి, వీళ్న్దు -(తలక్రిందుగా)పడి, కవలైయుళ్-దుఃఖమున, పడుకిన్రార్- పడుచున్నారే, ఎన్రు-అని, అతనుక్కే-దానికొఱకే, కవల్‌కిన్రేనే- దుఃఖపడుచున్నాను.

వివ: యమధర్మరాజును, ముద్గల మహర్షియును భగవన్నామ విషయముగా సంభాషించుచుండగా నది విని నరక లోకము గూడ స్వర్గ సుఖప్రద మైనది. అచటి ఘోర నారకీయజీవు లందరు మోక్ష మందినారు. ఇట్టియెడ ఆ స్వామి పరిపూర్ణు డను టలో సందియము లేదు గదా! నరకలోకమున గాక నీ భూలోక మున దుర్లభ నరజన్మము నెత్తిన మానవులు—

విశే: "ఏష నారాయణః శ్రీమాన్ క్షీరార్ణ వనికేతనః,
నాగపర్యంక ముత్సృజ్య హ్యాగతో మధురాం పురీమ్."
—"క్షీరసాగర శయాను డగు సాక్షాన్నారాయణమూర్తి శ్రీదేవి యంశజాత యగు రుక్మిణీదేవితో గూడ మధురానగరికి విచ్చేసినాడు."

అనునట్లుగ శ్రీరంగమున కవతరించి భక్తావనార్థమై యట నిత్యనివాసము చేయుచున్న శ్రీరంగని గాని యాతని రంగధామ ముమ గాని పలుకుటకు నోరురాక సామాన్యవిషయములలో పడి దుఃఖించుచున్నారే! అయ్యో, ఎంత కష్టము!!

13. ఎఱియు నీర్ వెఱికొళ్ వేలై మానిల త్తుయిర్‌కళెల్లామ్,
వెఱికొళ్ పూన్దుళవమాలై విణ్ణవర్‌కోనై యేత్త,
అఱివిలా మనిశ రెల్లామ్ అరఙ్గమెన్ఱళై్ౘ ప్పు రాకిల్,
పొఱియిల్ వాళ్ౘనరక మెల్లామ్ పుల్లెళుౘ న్దొళిౘయుమన్ఱే.

టీక: ఎఱియుమ్-(అలలు)లేచునట్టి, నీర్-నీరును, వెఱికొళ్- (నీచ) వాసనయును గల, వేలై-సముద్రముచే చుట్ట

బడిన, మానిలమ్+ఉయిర్‌కళ్+ఎల్లామ్-భూమియందలి చేతను లందరును, వెఱికొళ్-(సు)వాసన గల, తుళవమ్+మాలై-తిరు త్తుళాయిమాల గల, విణ్ణవర్‌కోనై-నిత్యసూరులకు ప్రభువును, ఏత్త-స్తుతించుటకు, అఱివు+ఇలా=జ్ఞానము లేని, మనిశర్-మను జులు, ఎల్లామ్-అందరును, అరఙ్గమ్+ఎన్ను-శ్రీరంగము అని, అழైప్పర్+ఆకిల్-పలికినవారైనచో, పొఱియిల్-(ఇంద్రియ) మార్గమున, వాழ్-నడచు, నరకమ్+ఎల్లామ్-నరక(రూప)మగు సంసార మంతయును, పుల్-పచ్చిక, ఎழுన్దు=లేచి (మొలిచి), ఒழியుమ్+అన్రే-బీడు అయి పోవును గదా!

వివ: అలలు వీచుచుండు నీరును దుర్గంధమును గల సముద్ర పరివేష్టిత మగు నీ నరలోకమున నుండువా రందరును అభినవ తులసీ మాలా విరాజితోరువక్షస్కుడును, నిత్యసూరినిర్వాహకుడు-అగు పరిమళ రంగపతిని స్తుతింపదగిన జ్ఞానము లేని జను లందరును కేవలము నోరార 'శ్రీరంగా' అని ఒక్కమా రనుసంధించిన చాలును వారి సంసార దుఃఖము లన్నియు సవాసనగ నశించును.

14. వణ్డిన మురలుమ్ శోలై మయిలిన మాలుమ్ శోలై,
కొణ్డల్ మీతణవుమ్ శోలై కుయిలిన జ్యాకువుమ్ శోలై,
అణ్డర్‌కో నమరుమ్ శోలై అది తిరువరఙ్గ మెన్నా,
మిణ్డర్ పాయ్ న్దుణ్ణుమ్ శోత్తై విలక్కి నాయ్‌క్కిడుమినీరే.

టీక వణ్డు+ఇనమ్-(మధుపానమత్త) భ్రమరగణము, మురలుమ్ - (ఝుమ్మని) రొద సేయు, శోలై-తోపులలో, ఇనమ్-గుంపులుగ, మయిల్-నెమిళ్ళు, ఆడుమ్-నృత్యము చేయు, శోలై-తోటలతో, కొణ్డల్=మేఘములు, మీదు-(ఆకసము)మీద,

అణవుమ్-తగులునట్లుండు, శోలై-ఉన్నతారామములతో, కుయిల్ -కోయిలలు, కూవుమ్-(మధురముగా పరస్పరము) పిలచుకొను, శోలై-ఉపవనములతో, అణ్డర్=బ్రహ్మాండమందలి దేవతలకు, కోన్ -ప్రభువు (సర్వేశ్వరుడు), అమరుమ్-నిత్యనివాసము చేయు, శోలై-తోటలను, అణి-ఆభరణముగా గల, తిరు+అరఙ్గమ్+ఎన్నా -శ్రీరంగము అని నోరార పలుకని, మిణ్డర్-(కృతఘ్ను లగు) మూర్ఖులు, పాయ్న్దు-సమీపించి, ఉణ్ణుమ్-భుజించెడి, శోత్తై-అన్నమును, విలక్కి-తీసి, నీరే-మీరే(దానిని), నాయ్క్కు-(కృతజ్ఞతగల) కుక్కకు, ఇడుమిన్=ఇండు(పెట్టుడు).

వివ: శ్రీరంగమున ఒక వైపున మదించిన తుమ్మెదలు ఝుమని రొదసేయుచుండును. మరొకవంక నెమిళ్ళు నాట్యమాడుచుండును. మేఘములు ఆకసము నొరసికొనుచుండును. ఆ యుద్యానవనములలో కోకిలల కలాలాపధ్వనులు శ్రవణానందము కల్గించుచుండును. ఆ యుపవనములలో సర్వదేవతానిర్వాహకు డగు సర్వేశ్వరుడు సంతోషముతో విహారము సలుపుచుండును. అట్టి యారామములతో నందముగ నలంకరింపబడిన శ్రీరంగ మను పేరును నోరార నుచ్చరింపని కృతఘ్ను లగు మూర్ఖులు భుజించు అన్నముమ మీరే బలాత్కారముగ వారిముందునుండి లాగివైచి కృతజ్ఞత గల కుక్కలకు పెట్టుడు.

15. మెయ్యర్క్కే మెయ్య నాకుమ్ వితి యిలాయెన్నైప్పోల,
పొయ్యర్క్కే పొయ్య నాకుమ్ పుట్కొడియుడై యకోమాన్,
ఉయ్యప్పో ముణర్వినార్ కట్కు ఒరువనె న్ఱుణర్న్దపిన్నై,
ఐయప్పా డఱుత్తు త్తోన్ఱు మళ్ళకనూ రరఙ్గమన్ఱే.

టీక :— పుళ్+కొడి-పక్షి (రాజు, గరుత్మంతుడు, ధ్వజముగా), ఉడై యు-కల్గిన, కోమాన్-సర్వేశ్వరుడు, ఎన్నై+ పోల - (అప్పటి) నన్ను పోలిన, మెయ్యర్‌క్కు-సత్య (అద్వేష) వంతులకు, మెయ్యన్ + ఆకుమ్-సత్యస్వరూపి (గామండును). విధి+ఇలా - భాగ్యములేని, ఎన్నై+పోల - (పూర్వపు) నన్ను పోలిన, పొయ్యర్‌క్కే-అసత్య వంతులకు (భగవద్విముఖులకు), పొయ్యన్-అసత్యవంతుడు, ఆకుమ్-అగును. ఉయ్య+పోయ్- ఉజ్జీవించు పోకడను, ఉణర్వినార్‌కళ్‌క్కు - జిజ్ఞాస కలిగినవారికి, ఒరువన్ - (సర్వేశ్వరు) డొకడే, ఎన్ను - అను, ఉణర్న్దపిన్నై - జ్ఞానము కలిగిన తర్వాత, ఐయ్యప్పాడు-సందేహమును, అఱుత్తు- ఛేదించి, తోన్ఱుమ్-తోచు (కనుపించు), అళగన్+ఊర్ - సుం దరుని ఊరు, అరఙ్గమ్+అన్ఱే-శ్రీరంగము గదా!

వివ : గరుడధ్వజుడు అనన్యశరణ్యు లగు ఉస్థితిలోని నావంటి అద్వేష్టులకు సత్యవంతుడుగా కనిపించును. (పూర్వావస్థలో) విషమ విషయ వాగురాలగ్న మానసు లగు నావంటి దౌర్భాగ్యుల కాత డసత్య వంతుడుగా తోచును. సంసారార్ణవ ముత్తరింపవలె నను జిజ్ఞాస యుదయించినవారికి మాత్రము సర్వేశ్వరు డొక్కడే- అతడు దుష్టశిక్షణ శిష్టరక్షణ మహాధ్వరదీక్షితుడై భూలోకమున విరాజిల్లుచున్నాడు - అని తప్పక తెలియును. అట్టి సర్వస్వామి నివసించు దివ్యక్షేత్రము శ్రీరంగధామమే యనుటలో సందియ మేల!

16. ఊతనాయ్ క్కళ్వనాకిప్పూర్ త్తరోడి తైన్ద కాలమ్,
మాతరార్ కయఱ్క్క ణెన్నుమ్ వలై యుళ్ పట్టఴున్దువేనై,

వోతరే యెన్రు శొల్లి ప్పున్దియిల్ పుకున్దు, తన్పాల్,
ఆతరమ్ పెరుకవైత్త వళ్zకనూ రరఙ్గ మన్డే.

టీక : కూతన్+ఆయ్-(ఈశ్వరుడును ధర్మాధర్మములును)లేవని పలుకువాడై, కళ్వన్+ఆయ్-(ఈశ్వర శేషమగు ఆత్మ నాదని పలుకు) వంచకుడై, తూర్తర్+ఓడు -(విషయాంతర ప్రవణులగు) ధూర్తులతో, ఇశైన్దకాలమ్-చేరితిరుగునపుడు, మాత రార్ - స్త్రీలయొక్క, కయల్-మత్స్యమువంటి, కణ్ఎన్నుమ్- కన్నులు అను, వలైయుళ్పట్టు=వలలో చిక్కుకొని, అళున్దువేనై- మునిగియుండు నన్ను, వోతరేఎన్రు శొల్లి-రమ్ము అని చెప్పి, పున్దియుళ్-(నా)మనస్సునందు, పుకున్దు-ప్రవేశించి, తన్పాల్- తనవిషయమున, ఆతరమ్-ఆదరము (ప్రేమ)ను, పెరుకవైత్త- మిక్కిలి పెంచిన, అళకన్ఊర్-సుందరు డుండు ఊరు (దివ్య దేశము), అరఙ్గమ్+అన్డే-శ్రీరంగము గదా,

వివ : ఈశ్వరుడును ధర్మమును లేదని కొంతకాలము వలికినాను. ఈశ్వరునికి శేషమగు ఆత్మను నాదని వాదించు వంచ కులతో సాంగత్యము చేయునట్టి విషయలోలురగు వారితో కలసి స్త్రీలవలలో దగులు కొని యుంటిని. ఇట్టి అధమాధము డగు నన్ను కనికరించి చేరదీసినవాడు శ్రీరంగధాముడు. తన దివ్య సుందరవిగ్రహమును నాకు సేవింపజేసి నా హృదయమున ప్రవే శించి తన విషయమున భక్తి నభివృద్ధి చేసిన ఆ శ్రీరంగని దివ్య నగరము శ్రీరంగక్షేత్రమే గదా !

17. విరుమ్బి నిన్ఱేత్తమాట్టేన్ విథియిలేన్ మథియొన్ఱిల్లై,
ఇరుమ్బుపోల్ వలియనెఞ్జ మిఱై యిఱై యురుకుమ్
వణ్ణమ్,
శురు మ్బమర్శోలై శూళ్‌ంద వరఙ్గమా కోయిల్కొణ్డ,
కరుమ్బినై కణ్డుకొ ణ్డెన్‌కణ్ణిణై కళిక్కుమాఱే.

వివ : విరుమ్బి - ప్రేమించి, నిన్ఱు - నిలిచి, ఏత్తమాట్టేన్ - స్తోత్రము చేయజాలను, విథి-విధి (అంజలి మొదలగు వ్యాపారములు), ఇలేన్-లేనివాడను, మథి - (సర్వేశ్వరు డొక డున్నా డను) మతి (జ్ఞానము), ఒన్ఱు-కొంచెమును, ఇల్లై-లేదు, ఇరుమ్బుపోల్-ఇనుము వంటి, వలియా-కఠిన మైన, నెఞ్జమ్ - (నా) మనస్సు, ఇఱై + ఇఱై -కొంచెము కొంచెముగ, ఉరుకుమ్ వణ్ణమ్ - కరుగునట్లు, శురుమ్బు - తుమ్మెదలు, అమర్ - అమరి యుండు, శోలై -తోపులచే, శూళ్ -చుట్టబడియుండు, మా-శ్లాఘ్య మైన, అరఙ్గమ్-శ్రీరంగమును, కోయిల్+కొణ్డ - వాసస్థానముగా చేసికొన్న, కరుమ్బినై - చెరకుగడ వంటి సరసుని, ఎన్ కణ్ + ఇణై -నాకన్నుల జంటతో, కణ్డు కొణ్డు-సేవించి, కళిక్కుమాఱే- ఆనందించు ప్రకార మెట్టిదో గదా!

వివ! తుమ్మెద లమరియున్న తోపులతో చుట్టబడియుండుటచే శ్లాఘ్య మైనది సుడీ శ్రీరంగక్షేత్రము. నిత్య నివాస స్థానముగ దాని నంగీకరించి చెరుకు వలె రసము చిప్పిలుచుండు శ్రీరంగని విషయమున ప్రావణ్యము లేక యిదివరలో నా మనస్సు కఠినమై యుండెను. అది క్రమ క్రమముగా మైనము వలె కరుగునట్లు నా స్వామిని సేవించి నా లోచనద్వయ మానందపడు రీతి ఎంత స్పృహణీయము.

18. ఇనితిరై త్తివలై మోత వెఱియుమ్తణ్ వరపై మీతే,
తని కిడ న్దరశు శెయ్యుమ్ తామరై క్కణ్ణ నెమ్మాన్,
కని యిరున్దనై య శెవ్వాయ్ క్కణ్ణనై క్కణ్ణ క్కణ్గళ్,
వనియరు ముత్తిరుమాలో ఎన్శెయ్కేన్ పావియేనే.

టీక: ఇని-ఇంపుగా, తిరై-అలలలోని, తివలై-తుంపరలు, మోత-మోదగా, ఎఱియుమ్-లేచుచుండు, తణ్-చల్లని, వరపై మీతు-(సముద్రమువంటి) ఏటి (కావేటి) నడుమ, తని-ఒంటరిగా, కిడన్దు-ఉండి (పవ్వళించి), అరశుశెయ్యుమ్-రాజ్యము చేయు (చేతనుల కామ క్రోధాదుల పోగొట్టు), తామరై+కణ్ణన్-పుండరీకాక్షుడగు రంగనాథుని, కని+ఇరున్దనైయ-దొండపం డుతో సమాన మైన, శెమ్+వాయ్-ఎఱ్ఱని అధరమును, కణ్ణనై-నేత్రములును గలవానిని, కణ్ణ-సేవింపగలిగిన, కణ్కళ్-కన్నులు, వని-చల్లని, అరుమ్బు-ఆనంద బాష్పములు, ఉతిరుమ్-ప్రవహించుటచే, పావియేన్-చక్కగ సేవింప భాగ్యము లేని దాసుడను, ఎన్-ఏమి, శెయ్కేన్-చేయగలను?

వివ:- ఇంపైన అలల తుంపురులతో పొంగుచుండు చల్లని కావేరీ నది మధ్య ఏకాంతశాయియై కామక్రోధాదులను నిర్మూలించి చేతనులను పాలించువాడు శ్రీరంగనాథుడు. దొండపండువంటి యాస్వామి యధరమును నేత్రములను సేవింపగలిగిన నేత్రములు గలిగియుండి గూడ వానిలో ఆనందాశ్రువు లుబుకుటచే నాయనను సేవింప నోచుకొనని దౌర్భాగ్యుడ నైనాను గదా!

19. కుడతిశై ముడియై వైత్తు క్కుణతిశై పాతమ్నీట్టి,
వడతిశై పిమ్బు కాట్టి తెన్దిశై యిలఙ్గై నోక్కి

క్కడల్నిఱక్కడవు ళెన్దైయరవణై త్తుయిలుమాకణ్డు,
ఉడలెన క్కురుకుమాలో ఎన్సెయ్ కే నులక త్తీరే.

టీక :- కడల్నిఱమ్-సముద్రమువంటి వర్ణము గల, కడవుళ్-
సర్వేశ్వరుడును, ఎన్దై-నాకు స్వామియునైన వాడు,
కుడమ్ + తిశై -పడమటి దిక్కున, ముడివైతె-శిరస్సును, వైత్తు-
ఉంచి, కుణమ్+తిశై =తూర్పు దిక్కున. పాతమ్-(శ్రీ)పాదము
(ల)ను, నీట్టి-(చక్కగ) జాపి, వడతిశై -ఉత్తరదిక్కులోనివారికి,
పిన్బు-పృష్ఠ (భాగసౌందర్య) మును, కాట్టి=చూపి, తెన్+తిశై -
దక్షిణదిక్కునందలి, ఇలజ్గై-లంకను, నోక్కి-చూచి, అరవు+అణై -
పాము (శేషుడు) అను ప్రక్కపై; తుయిలుమా-శయనించి
యుండుటను, కణ్డు-కని, ఎనక్కు-నాయొక్క, ఉడల్-ఒడలు,
ఉరుకుమ్-కరిగిపోవుచున్నది. ఉలక త్తీరే-లోకులారా, ఎన్-ఏమి
శెయ్ కేన్-చేయుదును, ఆలో-అయ్యో.

వివ: ఆదిశేషాహిపై విలాసముగా పవళించియున్న శ్రీరంగ
నాథుని సంస్థానరీతిని చూచి మనస్సింకను ఆయన
పాదమునందు లీనముగాలేదే యని బాధతో నాశరీరము కరిగి
పోవ జొచ్చినది. సముద్రమువంటి దేహచ్ఛాయ గల నాస్వామి
పడమటివైపున శిరసుంచి తూర్పుదిక్కుకు పాదములజాపి ఉత్తర
దిగ్వాసులకు పృష్ఠభాగసౌందర్యదర్శనభాగ్యము కలిగించుచు
శ్రీవిభీషణ చక్రవర్తిని కరుణించుటకై లంకాపురిని కటాక్షించు
చుండును గదా!

20. పాయునీ రరఙ్గద్దన్నుళ్ పామ్బణై పళ్ళికొణ్డ,
మాయనార్ తిరునన్ మార్వుమ్ మరతకవురువుమ్ తోళుమ్,
తూయతామరై క్కణ్కళుమ్ తు వరితళ్ పవళవాయుమ్,
ఆయశీర్ ముడియుమ్ తేశుమ్ అడియరోర్ క్కకలలామే.

టీక:— పాయుమ్-పారువట్టి, 'నిర్-నీటితో (చుట్టబడిన), అర ఙ్గమ్+తన్నుళ్-శ్రీరంగమున, పామ్బు+అణై-పాము (శేష) శయ్యపై, పళ్ళికొణ్డ-పవ్వళించియుండు, మాయనార్-ఆశ్చర్యచేష్టావంతుని (స్వామి) యొక్క, తిరు-లక్ష్మితోగూడిన, నల్-మంచి, మార్వమ-రొమ్మును, మరకతమ్+ఉరువుమ్-మరకతమణివంటి (శరీర) రూపమును, తోళుమ్ - బాహువులను, తూయ-విశుద్ధమగు, తామరై-తామర (పూరేకు)లను బోలిన, కణ్కళుమ్-కన్నులును, తువర్-ఎఱ్ఱని, ఇతళ్-పెదవులును, పవళమ్-పగడమువంటి (ఎరుపైన), వాయుమ్-నోరును, ఆయ-పురాతనమై, శీర్-విలక్షణమైన, ముడియుమ్-కిరీటమును, తేశుమ్-(ఈ దివ్యవస్తుసముదాయముల) తేజస్సును (శోభను) (సేవించిన) మావంటివారు, అకలలామే-విశ్లేషించ (ఎడబాయ) గలమా!

వివ! కావేరీనదియొక్క స్వచ్ఛజలము నిరంతరము చుట్టును పారుచుండు శ్రీరంగమున ననంతాహిపై శయనించియుండు మా స్వామియొక్క లక్ష్మీవంతమగు వక్షస్థలమును, మరకతరత్నమును బోలిన దేహమును, భుజములును, నిర్మల కమలాభ మగు నేత్రములును ప్రవాళాధరమును విలక్షణ కిరీట కాంతియును సేవించిన అస్మదాదులకు వాని నెడబాయదరమా!

21. వడివినాల్ మనమకొన్డి ప్పవళ వా యరఙ్గనార్కు,
తుడివినాల్ వాళ్zమాట్టాత్తొల్లై నెఞ్జే! నీ శొల్లాయ్,
అడియనార్ శెమ్బొనాయ వరువరై యన్నైయకోయిల్,
మడియనార్ కిడన్దవాత్తై మనత్తినాల్ నినై క్కలామే.

టీక: పవళమ్-పగడమువంటి, వాయ్-పెదవులు గల, అరఙ్గనార్కు-శ్రీరంగ నివాసుని (రంగనాథుని) విషయముగా, మనతు=మనస్సును, వడివినాలొన్డి-దాస్యము చేయుటకు పూని, తుడివినాల్=ధైర్యముతో, వాళ్zమాట్టా - జీవింపజాలని, తొల్లై-అనాది (కాలముగా భగవద్విషయము పోగొట్టుకొన్న), నెఞ్జే-మనసా, నీ-నీవే, శొల్లాయ్-చెప్పుమా, అడియనార్-అందము గల, శెమ్+పొన్+ఆయు-మంచి బంగారముచే చేయబడిన, అరువరై+అన్నైయ-మహామేరువువంటి, కోయిల్-శ్రీరంగమున, మడియనార్-నీలమణివంటిస్వామి, కిడన్ద+అత్తై-శయనించిన విధానమును, మనత్తినాల్-మనస్సుచే, నినై క్కలామే-తలప (విశదీకరింప) నగునా?

వివ: ప్రవాళాధరము గల శ్రీరంగనాథుని దాస్యమునకు నేను సిద్ధమయినాను. కాని నా మనస్సు భగవద్విషయమును ఎన్నడో పోగొట్టుకొన్నది. ఇపుడా మనస్సునే యడిగిచూచెదను. చిత్తమా, స్వచ్ఛ సువర్ణమయ మగు మేరుపర్వతమువలె మిలమిల మెరయుచుండు శ్రీరంగమున నీలమణినిభగాత్రు డగు కల్యాణ రంగనాథుడు పవ్వళించియుండు విధమును నీవైన భావింప గలవా!

22. పేశ్ట్రి పేశల్లాల్ పెరుమై యొన్ఱుణరలాకాతు,
ఆశ్ట్రార్ తజ్గట్కల్లా లఱియలావాను మల్లన్,
మాశ్ట్రార్ మనత్తుళానై వణజ్గి నామిరుప్పతల్లాల్,
పేశత్తా నావతుణ్డో పేతై నెఞ్జే! నీశొల్లాయ్.

టీక:— పేతై-అజ్ఞానము గల, నెఞ్జే-మనసా! పేశ్ట్రి పేశిటి - (వేదములును వైదిక పురుషులును) చెప్పినవానిని, పేశిల్+అల్లాల్-చెప్పినది తప్ప, పెరుమై-(సర్వేశ్వరుని స్వరూప రూపగుణ) విభూతులలో, ఒన్ఱు-కొంచె మైనను, ఉణరల్+ఆకాతు-తెలిసికొనుట దుర్లభము. ఆశత్తార్తజ్గట్కు+అల్లాల్-ఉపాయాంతరములు అను దోషము గలవారికి, అఱియల్+ఆవామమ్+అల్లన్-తెలిసికొనబడజాలని వాడుగా నున్నాడు. మాశత్తార్ మనత్తుళానై-పరిశుద్ధ హృదయమందు నిత్యనివాసము చేయువానిని, నామ్-(వానినే శరణాగతిగ పొందిన) మనము, వణజ్గి-నమస్కరించి, ఇరుప్పతు+అల్లాల్-(వానిమహిమను అనుసంధించినచో) నిలచెవమే గాని, పేశత్తానావతు+ఉణ్డో-మాట్లాడుటచే నేమి లాభము, నీ-(చపల స్వభావముగల)నీవే, శొల్లాయ్- (ఓమనసా, బదులు) చెప్పుమా!

వివ: తెలివితక్కువ మనసా, వేదములు చెప్పునంతవరకె తప్ప మనమింక నేమియును సర్వేశ్వరుని గురించి తెలిసికొనలేము. తన్నే ఉపాయముగా నమ్మినవారిని తప్ప యితరులాతని తెలిసికొనలేరు. కాబట్టి నిర్దోమల హృదయమందు నివసించు వానినే శరణముగా పొంది, మనము సేవించి యుజ్జీవింపవలెను. ఊరక వాని మహిమను తలచినను మాట్లాడినను నేమి లాభము, చంచలమైన మనసా, పల్కుమా!

23. కజ్గైయిల్ పునిత మాయ కావిరి నడువు పాట్టు,
పొజ్గునీర్ వరన్దు పాయుమ్ పూమ్ పొళి$_z$ లరజ్గన్దన్ను ళ్,
ఎజ్గళ్ మా లిఱైవ నీశన్ కిడన్దతోర్‌కిడక్కై కణ్డుమ్,
ఎజ్గనమ్ మఱన్దువాళ్$_z$కే నేళై$_z$యే నేళై$_z$యేనే।

టీక:— కజ్గైయిల్-గంగకంటెను, పునితమ్+ఆయ-పునీతమైన, కావిరినడువుపాట్టు - కావేరినదిమధ్య, పొజ్గ-పొంగుచు (వచ్చు), నీర్-ప్రవాహము, వరన్దు-వ్యాపించి, పాయుమ్-పారుటచే, పూమ్-పూచియుండు, పొళి$_z$ల్-కోటలు గల, అరజ్గమ్+తన్ను ళ్-శ్రీరంగమున (నుండి), ఎజ్గళ్-మాయందు, మాల్-వ్యామోహము గల, ఇఱైవన్-ప్రభువై, ఈశన్-నియామకు డగు రంగడు, కిడన్దతు-నిద్రించెదు, ఓర్-ఒక(సాటిలేని), కిడక్కై-శయనమును, కణ్డు-కని (సేవించి), ఏళై$_z$యేన్ఏళై$_z$యేన్-అతిచపలబుద్ధి గల నేను, ఎజ్గనమ్-ఏవిధముగ, మఱన్దు-మరచి యుండి, వాళ్$_z$కేన్-బ్రతుకజాతుమ।

వివ: గంగానదికంటె మిగుల పవిత్రమైన తిరుక్కావేరి నది మధ్యమున రమణీయ కుసుమోద్యాన పరివృతమై సర్వ జనమనో నయనానందకరముగ నలరారు చుండుమ గవా శ్రీరంగ క్షేత్రము. ఆశ్రిత వ్యామోహియు సర్వరక్షకుడును సర్వస్వామియు నగు సర్వేశ్వరుని శయన విధానమును సేవించిన నేను దానిని స్మరించి యెట్లు మనగలను?

24. పెళ్ళనీర్ వరన్దు పాయుమ్ విరిపొళి$_z$ లరజ్గన్దన్ను ళ్,
కళ్వనార్ కిడన్దవాఱుమ్ కమలనన్ ముకముమ్ కణ్డుమ్,

ఉళ్ళమే వలియైపోలు మొరువనె న్డుణరమాట్టాయ్,
కళ్ళమే కాతల్ శెయ్‌తున్ కళ్ళత్తే కళ్zక్కిన్దాయే.

టీక; వెళ్ళమ్-(గొప్ప)వెల్లువ గల, నీర్-(కావేరి) నీరము, వరన్డు-వ్యాపించి, పాయుమ్-పారునట్టి, విరి-విశాలమగు, పొళ్zళ్-తోపులు గల, అరఙ్గమ్+తన్నుళ్-శ్రీరంగమున, కళ్వనార్-(ఆశ్రితుల స్వాతంత్ర్యము) దొంగిలించు (రంగనాథుడు), కిడన్దవాఱుమ్-శయనించు విధానమును, కమలమ్+నల్+ముకముమ్=కమలమువలె రమ్య మయిన ముఖ (మండల) ముమ, కణ్డు+సేవించు (భాగ్యము పొందియును), ఉళ్ళమే-ఓ ఉల్లమా, వలియైపోలుమ్-కఠినముగా నున్నావు, ఒరువన్+ఎన్డు-(వాడు) ఒకడే (అద్వితీయుడు) అని, ఉణరమాట్టాయ్-తెలిసికొనజాలకున్నావు (ఈవిషయమున), కళ్ళమే-కృత్రిమముగ, కాతల్-ప్రేమ (భక్తి), శెయ్‌తు=చేసి, ఉన్-నీ, కళ్ళత్తే=కృత్రిమ కార్యమందే, కళ్zక్కిన్దాయే-(కాలమును) వ్యర్థము చేసికొనుచున్నావు గదా!

వివ: అపారప్రవాహము గల కావేరీనది శ్రీరంగముచుట్టును ప్రవహించుటచే ప్రాంతోద్యానములు పుష్పఫలభరితములై చూపరకు కనువిందు గొలుపుచుండును గదా! అచట ఆశ్రితుల స్వాతంత్ర్యము హరించునట్టి రంగనాథుడు పవ్వళించియుండు ప్రకారముమ - కమలమును బోలిన తన్ముఖసౌందర్యమును - సేవించు భాగ్యము కలిగినదానివై గూడ మనసా! నీవెంత కఠినముగ మన్నావు? అతడే పర్వస్వాత్పరు డని నీవేల తెలిసికొన

జాలవు? ఇట్టి సర్వేశ్వరునియందు కపటభక్తిచూపి వ్యర్థముగ కాలము గడుపుచున్నావే? ఎంత యాశ్చర్యము, ఏమి నటన!

25. కుళిత్తు మూన్ఱనలై యోమ్బిక్కుఱికొళన్దణమైతన్ని,
ఒళిత్తిట్టే నెన్గణిల్లై నిన్గణుమ్ పత్తనల్లేన్,
కళిప్ప తెన్కొణ్డు నమ్బీ! కడల్వణ్డా! కతఱుకిన్ఱేన్,
అళిత్తెన క్కరుళ్ శెయ్కణ్డా యరఙ్గమానగరుళానే!

టీక: కుళిత్తు-స్నానమాడి, మూన్ఱు+అనలై-మూడు అనలము (అగ్ని)లను, ఓమ్బి-వ్రేల్చుచు, కుఱికొళ్= రక్షించుకొనవలసిన, అన్దణమైతన్ని-బ్రాహ్మణ్యమును, ఒళిత్తిట్టేన్-వ్యర్థపరచుకొన్నాను, ఎన్కణ్-నాయందు (సాధనవిశేషము), ఇల్లై-లేదు, నిన్కణుమ్=నీ విషయమునను, పత్తన్-భక్తుడను, అల్లేన్=కాను, ఎన్కొణ్డు-ఏమి చూచి, కళిప్పతు-(నేను) సంతోషింతును, నమ్బి-(సౌశీల్యాది) గుణపూర్ణుడా, అరఙ్గమానగరుళానే - శ్రీరంగమహానగరమున నుండువాడా, కతఱుకిన్ఱేన్-నిష్ఫలముగ బిలుచుచున్నాను, ఎనక్కు=నన్ను, అళిత్తు-(నీకృపకు) పాత్రుని చేసి, అరుళ్శెయ్కణ్డాయ్-కటాక్షింపవలయును సుమీ!

వివ: నిత్యనైమిత్తికాది స్నానములు చేసి త్రేతాగ్నుల నుపాసించుచు మంత్రలోపాది విహీనముగ ననుష్ఠింపదగిన బ్రాహ్మణ్యమును భ్రష్టము చేసికొన్నాను. నిన్ను చేరుటకు ఒక సాధనమును అవలంబింపలేదు. నీయెడ భక్తి మొదలే లేదు. సౌశీల్యాది సద్గుణపరిపూర్ణుడ వగు సముద్రవర్ణా, శ్రీరంగధామా!

నాయం దేమీ చూచుకొని సంతోషింతును? దయతో నన్ను కని కరింపుమా!

26. పోతెల్లామ్ పోతుకొ ణ్డున్‌పొన్నడి పునై యమాట్టేన్,
తీతిలా మొళ్కళ్‌కొ ణ్డున్‌తిరుక్కుణమ్ శెప్పమాట్టేన్,
కాతలాల్ నెఞ్జ మన్బు కలన్దిలే నతుతన్నాలే,
ఏతిలే నరఙ్గర్‌క్కళ్లేన్ ఎన్‌శెయ్‌వాన్ తోన్టినేనే.

టీక: పోతు+ఎల్లామ్-కాలము లన్నిటియందును, పోతుకొణ్డు -పుష్పములను, ఉన్-నీ, పొన్+అడి=రమ్య మగు శ్రీచరణములందు, పునై యమాట్టేన్-సమర్పింపలేను, తీతు+ఇలా -దోషములు లేని, మొళ్కళ్‌కొణ్డు-వాక్కులతో, ఉన్-నీ, తిరు+ కుణమ్-కల్యాణగుణములను, శెప్పమాట్టేన్-చెప్పజాలను, కాత లాల్-ఆశచే, అన్బు-ప్రీతి, నెఞ్జమ్‌కలన్దిలేన్-మనస్సున నంటలేదు, అతుతన్నాలే-అందుచే, అరఙ్గర్‌క్కు-శ్రీరంగని, ఏతిలేన్-ఒక్క అవయవముచేనైన స్పృశింపలేను, ఎన్‌శెయ్‌వాన్-ఏమి చేయు టకు, తోన్టినేనే-జన్మించితినో గదా!

వివ: నీ సురమ్య శ్రీచరణములను పుష్పములతో పూజించి నాకాల మును సద్వినియోగపరచుకొనజాలని స్థితిలో నున్నాను. నిర్దుష్టవాక్కులచే నీకల్యాణగుణముల నసలే వర్ణింపలేను. ఇంతకు ముందు నిన్ను మనస్సుతోనైన చేరలేకపోయినాము. మనోవాక్కా యములలో నేయొక్కదానిచే నైనను శ్రీరంగని నిన్ను స్పృశిం పలేకపోయినాను. ఇట్టి నాజన్మ మేమి చేయుటకో గదా!

27. కురఙ్గుకళ్ మలై యై నూక్క కుళిత్తు త్తామ్పురణ్డిట్టోడి,
తరఙ్గనీ రడై క్కలు త్త శలం మిలా వదిలుమ్బోలేన్,
మరఙ్గళ్పోల్ వలియ నెఞ్జుమ్ వఞ్జనేన్ నెఞ్జతన్నాల్,
అరఙ్గనార్ క్కాట్చెయ్యాతే అళియ త్తే నయర్కిన్దేనే.

టీక: కురఙ్గుకళ్ - వానరవీరులు, మలై యై - కొండ(ల)ను, నూక్క-త్రోసికొని రాగా, తామ్-తాము, కుళిత్తు-(సముద్రజలమున) మునిగి, పురణ్డిట్టు-(ఇసుకలో) పొరలి, ఓడి-పరుగిడి, తరఙ్గమ్-తరంగములు గల, నీర్-సముద్రమును, అడై క్కలు త్త=అడచునట్టి, శలమ్=దోషము, ఇలా-లేని, అదిలుమ్= ఉడుతలనై నను, పోలేన్-పోలను, మరఙ్గళ్పోల్-వృక్షముల వలె, వలియనెఞ్జమ్-కఠినచి త్తము కలవాడనై, వఞ్జనేన్-వంచనపరుడనై, అళియ త్తేన్-ప్రేమ లేని నేను, అరఙ్గనార్కు-రంగనికి, నెఞ్జుతన్నాల్-మనోవృ త్తిచే, ఆళ్+శెయ్యాతే-దాస్యం చేయక, అయర్కిన్దేనే-మరచి అవర్థపడుచున్నాను.

వివ: మహావీరు లగు వానరశ్రేష్ఠులు శ్రీరామకై ంకర్యార్థమైన సేతుబంధనమునకై మహాపర్వతములను దొర్లించుకొని తెచ్చుచుండుటచూచి ఉడుతలు తాము తమయోపిన కై ంకర్యము చేయదలచి యెండిన ఇసుకలో దొరలి సేతువు వద్ద పొరలసాగినవి. వానరులు గండశిలలు పడవేసి వంతెన కట్టుచుండగా వానిమధ్య తమ యొడలి కంటుకొనిన యిసుకను దులుపునట్టి యుడుత జాతి కై నను నేను చెందవాల నైతినే. చెట్లవలె కఠిన హృదయమును వంచనను గలిగియుండి భ క్తి లేని నేను శ్రీరంగ నాథునికి మనస్సుతో నై న కై ంకర్యము చేయక చెడిపోవుచున్నానే. అయ్యో, నాగతి యిటులై నేమి కానున్నదో గదా!

28. ఉమ్బరా లఱియలాకా వొళియుళార్ ఆనై క్కాకి,
శెమ్బులా లుణ్డువాళ్కుమ్ ముతలై మేల్ శీఱి వన్దార్,
నమ్బరమాయ తుణ్డే నాయ్కళోమ్శిఱుమై యోరా,
ఎమ్బిరాట్ కాట్చెయ్యాతే యెన్శెయ్వాన్ తోన్ఱి నేనే.

టీక :- ఉమ్బరాల్-బ్రహ్మాదులచే, అఱియల్+ఆకా-విశదీకరింప రాని, ఒళియుళార్-తేజోమయు డగు నాస్వామి, ఆనై క్కాకి-గజేంద్రునికొరకు, శెమ్పులాల్-ఎర్రనిమాంసమును, ఉణ్డు-తిని, వాళ్కుమ్-జీవించెడి, ముతలై మేల్=మొసలి మీద, శీఱి-(మిగుల) కోపించి, వన్దార్ - (ఆ గజేంద్రుని వద్దకు) విచ్చేసెను, (రక్షించువాడుండగా) నమ్పరమాయతు-మన రక్షణమందు మన కొరభారము, ఉణ్డే-కలదా, నాయ్కళోమ్-కుక్కలవలె నీచు లైన మనయొక్క, శిఱుమైయోరా-దోషములందు దృష్టి లేనివారై. ఎమ్ పిరాన్కుక్కు-మన ఉపకారకు (డగు రంగనాథు) నకు, ఆళ్ + శెయ్యాతే-దాస్యము చేయక, ఎన్శెయ్ వాన్=ఏమి చేయుటకు, తోన్ఱినేనే-జన్మించితినో గదా?

వివ :- ఆ పరమపదనాథుడు బ్రహ్మాదులకు గూడ నిట్టిదని తెలి యరాని గొప్ప తేజస్సు గలవాడు. మొఱ్ఱో యని యాక్రో శించుచున్న గజేంద్రాళ్వాను కుయ్యాలించి మొసలిపై మిగుల కోప ముతో సుదర్శన చక్రాయుధము దాల్చి గజేంద్రు డున్న మడుగు దరి జేరెను. సర్వరక్షకుడగు రమాపతి తనభక్తుల పక్షమున నుండగ స్వరక్షణభారము మన కేల? శునకములవలె నీచులగు మన యవ రాధములు లెక్కింపక మన కుపకారము చేయుటకే సంసిద్ధుడుగా నుండు రంగనాథునకు కైంకర్యము చేయజాలని యీ తుచ్ఛ జన్మ మన కేల?

28\. ఊరిలేన్ కాణి యిల్లై ఉఱవు మత్తారువరిల్లై,
పారిల్ నిన్ పాతమూలమ్ పట్రిలేన్, పరమమూర్తీ,
కారొళి వణ్ణనే! కణ్ణనే! కతరుకిన్డేన్,
ఆరుళర్ కళైకణ్ అమ్మా! అరఙ్గమానకరుళానే.

టీక :- ఊర్ + ఇలేన్ - (దేవర యవతరించిన) ఊరులలో (జన్మింప) లేకపోతిని, కాణి-మాన్యభూమి, ఇల్లై-లేదు, ఉఱవు-బంధువులు, ఇల్లై-లేనివాడను, పారిల్ = ఈ భూమిలో (వసించి), నిన్-నీ, పాతమూలమ్=పాదమూలమును, పట్రు+ఇలేన్-రక్షకముగా ఆశ్రయింప నైతిని, పరమూర్తీ=సర్వస్వామియె, కార్+ఒళివణ్ణనే-వర్షామేఘకాంతి గలిగి, కణ్ణనే-ఆశ్రిత సులభు డగువాడా, కతరుకిన్డేన్-దుఃఖపడుచున్నాను, అమ్మా-స్వామీ, అరఙ్గమానకరుళానే-ఆశ్రితరక్షణకై శ్రీరంగమున నవతరించియున్న ప్రభూ,(దాసునకు) కళైకణ్-(నీవుతప్ప) రక్షకులు ఆర్-ఎవరు, ఉళర్-ఉన్నారు.

వివ:— స్వామీ! దేవర నిత్యనివాసముచేయు సాలగ్రామము, అయోధ్య, శ్రీరంగము మొదలగు దివ్యక్షేత్రములందు జన్మింప నైతిని. ద్రావిడవేదాధ్యయన ప్రతిఫలముగా వృత్తిగా నిచ్చిన మడిమాన్యము లనలే లేవు. బంధువులు గాని స్నేహితులు గాని ముందే లేరు. ఇట్టి స్థితిలో ఈ నీచభూమిలో మండి గూడ నింతవరకు నీ శ్రీచరణముల నాశ్రయించుబుద్ధి నా కలవడలేదు. వర్షామేఘపరమోదారుడ వగు నో సర్వస్వామీ! నాస్థితికి నేను మిక్కిలి దుఃఖించుచున్నాను. నిను వినా నాకెవరు గతిరా! నిక్కముగ నన్నేలుకోరా!

30. మనత్తి లోర్ తూయ్మై యిల్లై వాయిలోరిన్ శొల్లిల్లై
శినత్తినాల్ శెత్తమ్ నోక్కి తీవిళి విళివన్ వాళా
పునత్తుళా్యయ్ మాత్తెయానే పొన్నిశూళ్ తిరువరజ్గా
ఎనక్కినిక్కతియెన్ శొల్లాయెన్నై యాళుడైయ కోవే.

టీక :— పునమ్ + తుళా్యయ్మాత్తైయానే - పవిత్రతులసీమాల దాల్చినస్వామి, పొన్ని-కావేరిచే, శూళ్-చుట్టబడిన, తిరువరజ్గా -శ్రీరంగధామా, ఎన్నై-నన్ను, ఆళ్+ఉడైయ-దాసునిగా చేసి కొన్న, కోవే-స్వామీ, మనత్తిల్ - మనస్సున, ఓర్ = ఒక (కొంచెము), తూయ్మై-పరిశుద్ధత(యైన), ఇల్లై =లేనివాడను। వాయిల్-నోటిలో, ఓర్-ఒక, ఇన్-ఇంపైన, శొల్-మాటయును, ఇల్లై-లేదు, శినత్తినాల్=కోపముతో, శెత్తమ్-పగ యగుపించు నట్లు, నోక్కి-చూచి, తీవిళి విళివన్-మిగుల కఠినముగ మాట్లాడు చుందును, వాళా-(ఇదే) ప్రయోజనముగా (భావింతును). ఇని-ఇక(మీద), ఎనక్కు-(ఇంతకఠినుడగు) నాకు, కతి-గతి (దిక్కు), ఎన్-ఏది, శొల్లాయ్-(కరుణించి) పల్కుము.

వివ: పవిత్ర తులసీమాలాలంకృత దివ్యమంగళవిగ్రహముతో కావేరీనదీ పరివృత శ్రీరంగధామమున నిత్యనివాసము చేయు స్వామీ। నన్నేలుకో ప్రభూ। అయ్యో, నాతప్పులు లెక్కకు మిక్కుటమై కొండలు కోట్లుగా పెరిగిపోవుచున్నవే। హృదయమా కుత్సితము; నోనీ మధురవాణి యందసూ యింతవర కలవడ లేదు. చిడిముడిపాటుతో అందరిని ధిక్కరించి పలుకుట యొక్కటే అలవా టయినది. ఇట్టి క్రూరుడగు దాసుని కేది దారి। ఆనతీయ గదవే స్వామీ।

31. తవత్తుళార్ తమ్మి లల్లేన్ తనమ్ పడై త్తారి లల్లేన్,
ఉవర్ త్తనీ ర్పోలవెన్న మ త్తవర్ క్కొన్ఱు మల్లేన్,
తువర్ త్త శెవ్వాయినార్క్కే తువక్కఱత్తురిత నానేన్,
అవ త్తమే పిఱవి తన్దా యరఙ్గమానకరుళానే.

టీక:— తవత్తుళార్తమ్మిల్ - (మోక్షార్థమై) తపస్సుచేయువారి సమూహమున, అల్లే న్-కాను(లేను), తనమ్-భాగవత కైంకర్యమునకై) ధనము, పడై త్తారిల్-పొందినవారిలో, అల్లేన్ -(చేరినవాడను) కాను, ఉవర్ త్త నీర్ + పోల=ఉప్పు నీటివలె, ఎన్తన్ఉ త్త వర్కు-నాబంధువులకు, ఒన్ఱుమ్+అల్లే న్-కొంచెమైన (మంచివాడను) కాలేకపోతిని, తువక్ త్త-మిక్కిలి, శెవ్వాయ్ నార్క్కే=ఎర్రని పెదవులు గల స్త్రీలకై మాత్రమే, తువక్కు+ అఱ-కట్టుబాటులేక, తురిశన్-ఆనేన్+చోరుడ నైతిని (ఇట్టినాకు), అరఙ్గమానకరుళానే-శ్రీరంగనాథుడా, పిఱవి-జన్మము, అవమే- వ్యర్థముగ, తన్దాయ్-ఇచ్చినావు గదా।

వివ: మోక్షార్థు లగు తపోనిష్ఠులలో చేరలేదు. భగవద్భాగవ తాచార్య కైంకర్యమునకై ద్రవ్యార్జనచేసినవారిలో నంతకంటె చేరనైతిని. ఉప్పునీరు ముఖమున చల్లుకొన్నచో కన్నులు తెరవజాలనట్లి, బంధువులు నా మొగము చూడకుండు నట్లు ప్రవర్తించినాను. పరమసౌందర్యవతులగు రమణులయంద మును దొంగవలె సమీపించి యనుభవించుటకే యింతవరకు తాప త్రయపడినాను. అయ్యో, పరమప్రయోజన మాశించి మీ రను గ్రహించిన నాజన్మమును కుక్కలు చింపిన విస్తరివలెనే వ్యర్థము చేసి కొన్నానే. నే నెట్టి భాగ్యహీనుడను. త్రాగలేని పిల్లి పోర్ల ద్రోసికొన్నట్లే అయినది గదా నా పని।

32. ఆర్త్తు వణ్డలమ్బుమ్ శోలై యుడి తిరువరఙ్గత్తమ్మాళ్,
కార్తిర ళనై యమేని క్కణ్ణనే! ఉనై క్కాణుమ్,
మార్క్క మొన్ఱఱియమాట్టా మనిశరిల్ తురిశనాయ,
మూర్క్కనేన్ వన్దునిన్ఱేన్ మూర్క్కనేన్ మూర్క్కనేనే.

టీక: వణ్డు-తుమ్మెదలు, ఆర్త్తు-శబ్దించుచు, అలమ్బుమ్-సంచరించు, శోలై-తోటలు గల, అడి-(ప్రపంచమునకు) అభరణ మైన, తిరు+అరఙ్గమ్+అమ్మాళ్-శ్రీరంగమున వస్వసించిన కార్+తిరళ్+అనై యు-నల్లని మేఘముల సమూహమువంటి, మేని-మేనుగల, కణ్ణనే-ఆశ్రితసులభుడా, ఉనై - నిన్ను, కాణుమ్-కనునట్టి, మార్కమ్-మార్గము, (ఉపాయము) ఒన్ఱు-ఒకటియు, అఱియమాట్టా-తెలిసికొనజాలనివాడనై, మనిశరిల్-మనుజులలో, తురిశన్+ఆయ-కృత్రిమత గలవాడనై, మూర్క్కన్+ఏన్-మూర్ఖుడనగు నేను, వన్దు-వచ్చి, నిన్ఱేన్-(నీసమీపమున) నిలచినాను. మూర్క్కనేన్మూర్క్కనేనే-మూర్ఖాతిమూర్ఖుడను సుమా!

వివ: ఝుమ్మని తుమ్మెదలు శ్రవణానందముగా గానము చేయుచు తిరుగుచుండు ప్రదేశముగదా శ్రీరంగము. మంచితోటలు గలిగి ప్రకృతికి ఆభరణప్రాయ మైన యాదివ్యదేశమున శయనించి యుండు నీలఘనాభ శరీరశోభ గల స్వామీ! నీవు లభించు(పొందు) నుపాయ మొకటియును నెఱుగలేకపోతిని. కుత్సితబుద్ధిగల నేను నీరక్షణ కోరి నీసన్నిధిని జేరినాను. మానవులలో నావంటి నీచు డెందు వెదకినను దొరకడుగదా!

33. మెయ్యెల్లామ్పోకవిట్టు విరికుళ$_z$లారిల్పట్టు,
పొయ్యెల్లామ్పొదిన్దుకొణ్డ పోళ్$_z$క్కనేన్ వన్దునిన్ఱేన్,

ఐయనే! అరఙ్గనే! ఉన్నరుళెమ్మ మాశై తన్నాల్,
పొయ్యనేన్ వన్దునిన్దేన్ పొయ్యనేన్‌పొయ్యనేనే.

టీక : మెయ్‌+ఎల్లామ్‌-సత్యసంకల్పమును, సత్యవాక్కును, సత్యకార్యమును, పోకవిట్టు-పూర్తిగ వదలి, విరికుళ్జల్‌ +ఆరిల్‌-విరివి అయిన కేశపాశము గల స్త్రీల (వల) లో చిక్కి కొని, పొయ్‌+ఎల్లామ్‌-అసత్య మయిన వానినన్నిటిని, పొలిన్దు కొణ్డ-పూర్తిగ పైనవేసికొనిన, పోళ్జకనేన్‌-క్రమము తప్పిన నేను, వన్దు-(లజ్జ లేనివాడనై) వచ్చి, నిన్దేన్‌-(నీయెదుట)నిలచి నాను, ఐయనే-నాకు స్వామియై, అరఙ్గనే-శ్రీరంగ (మందు శయనించిన) ప్రభూ, ఉన్‌+అరుళ్‌+ఎన్నుమ్‌+ఆశై తన్నాల్‌- నీకరుణపై గల ఆశచేత, వన్దు-వచ్చి, నిన్దేన్‌-నిలచినాను, పొయ్య నేన్‌ పొయ్యనేనే-అన్నివిధములుగను అయోగ్యుడను.

విప : త్రికరణశుద్ధిగా సత్యవర్తనహీనుడనై మనోజ్ఞ కేశపాశము గల యింతుల వలలో చిక్కుకొని సత్క్రమానుష్ఠానము లను వదలి లజ్జావిహీనుడనై వచ్చి మిమ్మాశ్రయించినాను. ఇక మీసన్నిధియే సర్వవిధ శరణ్య మని నమ్ముకొన్నాము. శ్రీరంగ నాథా! ఎన్ని దోషము లున్నను నీవాడ నని శరణు జొచ్చిన వానిని రక్షింపక వదలను అని చేసిన నీ ప్రతిజ్ఞయే సర్వవిధముల చేతను అయోగ్యుడగు నన్ను కాపాడక మానదు.

విశే : "మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన,
దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేత దగర్హితమ్."

"మిత్రుడై నన్ను శరణు జొచ్చిన వాని నెన్ని దోషము లున్నను రక్షింపక వదలను" అని పల్కిన శ్రీరామచంద్రుని శ్రీసూక్తిస్మరణీయముగదా యిట!

34. ఉళ్ళత్తే యుఱై యుమ్ మాలై ఉళ్ళువా రుణర్వొన్డిల్లా,
కళ్ళత్తే నానుమ్ తొణ్డాయ్ తొణ్డుక్కే కోలమ్ పూణ్డు,
ఉళ్ళువా రుళ్ళిత్తెల్లా ముడనిరు న్దఱిది యెన్ఱు,
వెళ్గిప్పో యెన్నుళ్ళేనాన్ విలవఱ చ్చిరి త్తిట్టేనే.

టీక: ఉళ్ళత్తు - ఉల్లములో, ఉఱైయుమ్ - సదావసించు, మాలై -సర్వాధికు (డగు శ్రియఃపతి) ని, ఉళ్ళువార్- అనుసంధింప (వలుక) దగిన, ఉణర్వు+ఒన్డు - (ఆత్మజ్ఞానము, భగవద్జ్ఞానము, దేహజ్ఞానముఅను వీనిలో) ఒకజ్ఞానమును, ఇల్లా -లేనివాడమ, కళ్ళత్తేన్-కపట (నటనా) పరుడనై, నానుమ్- నేనును, తొణ్డు+ఆయ్=దాస్యమున అన్వయించి, తొణ్డుక్కే= దాస్యవృత్తికి (తగిన). కోలమ్=నామరూపాదులను, పూణ్డు- వహించి, ఉళ్ళువార్-అనుసంధాతలు, ఉళ్ళిత్తు+ఎల్లామ్-అను సంధించువాని నన్నిటిని, ఉడన్+ఇరున్దు-(వారితో) కూడ నుండి అఱితు-(నీవు) తెలిసికొనుచున్నావు, ఎన్ఱు-అని, నాన్-నేను, ఉళ్ళమ్+ఉళ్ళే-(నా) హృదయముననే, వెళ్గి+పోయ్-లజ్జనంది, విలవఱ-(ఎవరైన పరిహసింతురేమో యని కూడ) సిగ్గు లేక, శిరిత్తు+ఇట్టేన్-నవ్వితిని.

వివ: హృదయకమలమున నిత్యము నివసించు శ్రియఃపతిని అనుసంధింపదగిన స్వరూపజ్ఞానము నాకు లేదు. ఇట్టి నేను లోకులను మోసపుచ్చుటకైన జ్ఞానవంతునివలె నటింపబూనినాను. భగవద్దాసు డనదగిన వేషము దాల్చి నీకైంకర్యత్వర గలవానివలె కనుపింప సాగినాను. నాచేష్ట లన్నియు నీవు నాలోననుండి తెలిసి కొనుచున్నావని నేను గుర్తించి, ఇతరులు నన్ను జూచి పరిహ

సింతు రేమో యను లజ్జకూడ వదలి నవ్వినాను. నేనెంత నీచుడను!

35. తావి యన్ఱులగ మెల్లామ్ తలై విళాక్కొణ్ణ వెన్దాయ్!
శేవియే నున్నై యల్లాల్ శిక్కెన చ్చెజ్ఞద్కాలే!
ఆవియే యముతే యెన్ద నారుయిర నైయనెన్దాయ్
పావియే నున్నై యల్లాల్ పావియేన్ పావియేనే.

టీక: అన్ఱు – (మహాబలిచే నపహరింపబడి) యప్పుడు, ఉల గమ్+ఎల్లామ్–లోక మంతటిని, తావి–కొలిచి, తలై విళా క్కొణ్ణ–(జనుల) శిరస్సులందు శ్రీచరణములు పడునట్లు చేసిన, ఎన్దాయ్ – నాకు స్వామి యైన వాడా, శిక్కెన – ప్రసన్న మైన, శెమ్+కణ్–ఎఱ్ఱని కన్నులు గల, మాలే–భక్త వశ్యుడా, ఉన్నై +అల్లాల్–నిను వినా యితరులను, శేవియేన్–సేవింపను, ఆవియే –నా ప్రాణమా, అముతే–(నా జిహ్వకు) అమృతమా, ఎన్దనార్+ ఉయిర్+అనై య–నాప్రాణమునకు ప్రాణ మైన, ఎన్దాయ్+ – నాస్వామీ, పావియేన్ పావియేనే–మహాపాపి నగు నేను, ఉన్నై+అల్లాల్–నిన్ను తప్ప, పావియేన్–భావింపనుసుమా.

వివ: రంగనాథా! మహాబలి త్రిలోకములు దోచుకొన్నపుడు అందరి శిరస్సులందును నీ శ్రీచరణరేణువులు సోకునట్లుగా జగత్తు నంతయు కొలిచినావుగదా! నాయందు వ్యామోహముచే ప్రసన్న మైన నేత్రములు గలవాడా, నిన్ను తప్ప నితరులను సేవింపను. నాకు ప్రాణభూతుడా, నాజిహ్వకు అమృతమువంటి వాడా, దయనీయ మగు నాప్రాణమున కంతరాత్మా! మహాపాపి నగు నేను నిన్ను తప్ప మరొకరిని కొలువను.

36. మళైzక్కన్నువరై మునేన్దుమ్ మైన్దనే! మతురవాఱే!
ఉళైzక్కన్నెప్పోలనోక్కుముడై యవర్ వలై యుళ్ పట్టు,
ఉళైzక్కిన్నేఱ్కెన్నై నోక్కాతొళిzవతే యున్నై యెన్నే,
అళైzక్కిన్నే నాతిమూర్త్తి యరజ్గమానకరుళానే!

టీక:— మళైzక్కు-(ఇంద్రునిచే వర్షింపబడిన)వర్షమునకు, అన్ను-(గోపకులు దుఃఖించి) నపుడు, వరై-కొండను, మున్-ముందుగనే, ఏన్దుమ్-ఛత్రమువలె ఎత్తి(ధరించి)న, మైన్దనే-మహాబలశాలీ, మతురమ్+ఆఱే=మంచినీరుగల ఏటివంటివాడా, ఉళై+కన్నెపోల-జింకపిల్ల చూపులవంటి, నోక్కమ్+ఉడై యవర్-చూపులు గల స్త్రీలయొక్క, వలై యిల్-వలలో, పట్టు-పడి (చిక్కికొని), ఉళైక్కిన్నేఱ్కు-తుళ్ళి పడునట్టి, ఎన్నై-నన్ను నోక్కాతు+ఒళిzవతే-కటాక్షింపకున్నావే, ఆతిమూర్త్తి-జగత్కారణ మైన, అరజ్గమానకరుళానే = శ్రీరంగధామా, ఉన్నై-నిన్ను, అళైzక్కిన్నేన్ = (రక్షణకై) పిలుచుచున్నాను, ఎన్నే-(ఆలసింప కారణము) ఏమి?

వివ: ఇంద్రుడు కురిపించిన వర్షముచే కలిగిన గోగోపకులబాధ లను నివారించుటకు చేతి కందిన యొక కొండనెత్తి యాశ్రిత రక్షణ చేసిన స్వామీ! మధురజలము గల నదిని బోలినవాడా, హరిణలోచన లగు స్త్రీల దృష్టిపాశమున జిక్కికొని విలవిలలాడు నన్ను కటాక్షింపకున్నావేమి? జగత్కారణా! శ్రీరంగధామా! దాసుని రక్షింపరాకున్నావేమి? ఆలసింప కత మేమి?

37. తెళివిలా క్కలజ్గల్ నీర్ శూళ్zతిరువరజ్గత్తు ళోజ్గమ్,
ఒళియుళార్ తామే యన్ఱే తన్దైయుమ్ తాయు మావార్,

ఎళియతోర్ ఱరుళుమన్ఱే యెన్దిర త్తెమ్బిరానార్,
అళియన్ నమ్పైయల్ ఎన్నార్ అమ్మవో! కొడియవాఱే.

టీక: తన్దైయుమ్-తండ్రియు, తాయుమ్+ఆవార్-తల్లియు నగువాడు, తెళివు+ఇలా-స్వచ్ఛతలేని, కలజ్గల్-కలత చెందిన, నీర్-నీరముతో, శూళ్z-చుట్టబడిన తిరు+అరఙ్గత్తుళ్-శ్రీరంగమున, ఓఙ్గ-అతిశయించి వచ్చు, ఒళి+ఉళార-తేజస్సు గలవాడు, తామే+అన్ఱే-తానే గదా, (అట్టినాస్వామి) ఎన్తిఱత్తు-నావిషయమున (చేయునది), ఎళియతు+ఓర్+అరుళ్+అన్ఱే-ఒకతూరి చల్లగ కటాక్షించుటయే గదా, ఎమ్+పిరాన్+ఆర్=దాసుని కుపకారకు డగుస్వామి, నమ్+పైయల్-మనబిడ్డ యగు వీడు, నమ్+అళియన్-మనకృపకు తగినవాడు. ఎన్నార్-అని (గూడ) అనలేదు (గదా), అమ్మ+ఓ-ఓయమ్మో, (నా ఆర్తధ్వని వినియును నిద్రించుచున్నారే, కొడియవాఱే - వీరిస్వభావము మిగుల కఠినముగ తోచుచున్నదే!

వివ: నాకు హితము చేయు తండ్రియు, ప్రియము చేయు తల్లియు గూడ కల్మషనీరము ప్రవహించు కావేరి తోయముతో పరివేష్టిత మగు శ్రీరంగమున నివసించియుండు మహా తేజశ్శాలి రంగనాథుడే. అట్టి స్వామి నావిషయమున చల్లగ కటాక్షించుటయే గదా నాకు కావలసినది. ఉపకారకు డగు స్వామి "మనపిల్లవాడగు వీడు మనకృపకు పాత్రుడు" అని అనలేదుగదా! ఓయమ్మో, వీరి స్వభావము మిక్కిలి కఠినముగ నున్నదే.

విశే: ఇప్పుట్టున పాపతేడును బోలిన కంకంటి పాపరాజు కవీంద్రుడు సీతాదివిచే ఆమె పరిత్యాగఘట్టమున పల్కించిన పల్కులు జ్ఞప్తికివచ్చి ఎట్టికఠినగుండెగూడ కరగిపోకుండునే.

ఎఱుగని మూఢులాడుకొను నెగ్గులకున్ భయమంది యిప్పుడే
కఱకుమనంబుతో విభుఁడు కాననసీమలకంపెఁగాక! యు
త్తెఱఁ గొకసారి నన్ బిలచి సుంత మనోవ్యథ తెల్పినిన్ను నే
మఱనని వంపఁడయ్యె- నభిమానము గూర్మియు నెందుఁ
బోయెనో!

38. మేమ్ పొరుళ్ పోకవిట్టు మెయ్మైయె మిక వుణర్న్దు,
అమ్బరి శటిన్దుకొణ్డు ఐమ్పులన కత్తడక్కి,
కామ్బఱ త్తలై శిరైత్తున్కడై త్తలై యిరున్దు,వాళ్zమ్,
శోమ్బరై యుకత్తిపోలుమ్ శూళ్zపున లరఙ్గత్తానే!

టీక :— పునల్-కావేరిచే, శూళ్z-చుట్టబడిన, అరఙ్గత్తానే-శ్రీరంగ
నాథా, మేమ్-మేలైన, పొరుళ్-ప్రాకృతపదార్థము
లను, పోకవిట్టు- (పూర్తిగ)వదలివేసి, మెయ్మైయె-ఆత్మవస్తు
వును, మిక-బాగుగ, ఉణర్న్దు-తెలిసికొని, ఐమ్=ఐదు, పులన్=
ఇంద్రియములను, అకమ్+అడక్కి - లోపల నణచి (యుంచి),
కామ్పు-(ఉపాయాంతర) సంబంధము నశించునట్లు, తలై కరైత్తు
-తమపాపములు తొలగించి, ఉన్తలైక్కడై = నీసన్నిధిలో,
ఇరున్దు-(దృఢముగా) ఉండి, వాళ్zమ్-నివసించు, శోమ్పరై =
సోమరులనుగూర్చి, ఉకత్తిపోయుమ్-సంతోషించుదువు గదా!

వివ : కావేరీపరివేష్టిత శ్రీరంగమున శయనించుస్వామీ!
ప్రాకృత వస్తువులను నవాసనగ వదలి, ఆత్మస్వరూపము
పూర్తిగ గుర్తించువారే నీ శిష్టులు. ఈ జీవులకు సర్వేశ్వర కైంక
ర్యమే ఉజ్జీవన హేతు వని యెరిగి, ఇంద్రియనిగ్రహముతో నిత
రోపాయములను విసర్జించి, నీ సన్నిధినే నివసించువారిని మాత్రమే
నీవు రక్షింతువుగదా!

ఇట నీ గీతాచార్యవచనము స్మరణీయము—

“అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్”.

ఎవ రనన్యశరణ్యులై నాయందే త్రికరణములను నిల్పెదరో అట్టి మదేకవృత్తుల యోగక్షేమముల భారము నేను వహింతును.

39. అడిమైయిల్ కుడిమై యిల్లా అయల్ శతుప్పేదిమారిల్,
కుడిమైయిల్ కడమై పట్ట కుక్కరిల్ పిఱప్పరేలుమ్,
ముడియినిల్ తుళబమ్ వైత్తాయ్ మొయ్కళ్ళిక్కన్పు
శెయ్యుమ్,
అడియారై యుక తి కోలుమ్ అరజ్గమానకరుళానే!

టీక:— ముడియినిల్-శిరసున, తుళపమ్ - తులసి(మాల), వైత్తాయ్ - ధరించిన, అరజ్గమానకరుళానే - శ్రీరంగ శయనా, అడిమైయిల్-(నీ) దాస్యమున, కుడిమై-పురుషార్థబుద్ధి, ఇల్లా-లేనివారై, అయల్-(దానికి) ఇతరముగ, శతుప్పు+ఏది మారిల్-చతుర్వేదముల నధ్యయనము చేసినవారికంటె, కుడిమై యిల్-దాస్యమున, కడై మై+పట్ట - ప్రాప్తిగల, కుక్కరిల్ - (పంచమజాతికంటె) హీనకులమున, పిఱప్పర్+ఏలుమ్-జన్మించిన వారైనను, మొయ్-పొందిన, కళ్ళక్కు-(నీ) శ్రీపాదములకు, అన్పు=భక్తి, శెయ్యుమ్-చేయు, అడియరై-దాసులను, ఉకత్తి కోలుమ్-ప్రేమించువాడవుగదా నీవు.

వివ: తులసీమాలాలంకృతశిరస్సు గల శ్రీరంగనాథా! నీ దాస్యమే సర్వధర్మములకంటె శ్రేష్ఠమని యెఱుగక దానిని వదలి చతుర్వేదముల నధ్యయనమును చేయువా రధములు. వారికంటె —

విశే: " త్వద్భృత్యభృత్యపరిచారకభృత్యభృత్య
భృత్యస్యభృత్య ఇతి మాం స్మర లోకనాథ "

'నీ భృత్యభృత్య భృత్యభృత్యపరంపరలో చివరివాడనుగా నన్ను తలపుము' అని శ్రీకులశేఖరాళ్వారులు పలికినట్లు త్వదీయకైంకర్యలక్ష్మీసంపన్నులు పంచమజాతికంటె నధమకులమున బుట్టినను త్వదంతరంగ కైంకర్యైకనిష్ఠాగరిష్ఠు లగునట్టి వారిని మాత్రమే నీవు దరిచేరనిచ్చి లాలింతువు గదా!

40\. తిరు మఱు మార్వ! నిన్నై చ్చిన్దైయుళ్ తికళ్z వైత్తు,
మరువియ మనత్త రాకిల్ మానిలత్తుయిర్ కళెల్లామ్,
వెరువుఱ క్కొన్ఱుశుట్టి ట్టిట్టియ విన్నైయ రేలుమ్,
అరువినై ప్పయన తుయ్యార్ అరఙ్గమానకరుళానే!

టీక: తిరు–శ్రీ(మహాలక్ష్మి)ని, మఱు–మచ్చ(శ్రీవత్సము)ను మార్వ–వక్షమున గలవాడైన, అరఙ్గమానకరుళానే–శ్రీరంగశాయీ, మానిలమ్+ఉయిర్కళ్+ఎల్లామ్=(ఈ)గొప్ప భూమియందలి ప్రాణు లందరును, వెరువు+ఉఱ=ప్రపంచము (అంతయు) వడకునట్లు, కొన్ఱు–చంపియు, శుట్టు+ఇట్టు–దహించియు (ఇట్లు), ఈట్టియ–సంపాదించిన, విన్నైయర్+ఏలుమ్–

పాపము గలవారైనను, నిన్నై-(శ్రియఃపతిని) నిన్ను, శిన్దై యుళ్ - తమ మనస్సున, తికళ్వై త్తు-ప్రకాశించునట్లు ఉంచి (నిలుపుకొని), మరువియ - దృఢమైన, మన త్తర్+అకిల్ = మనస్సు (అధ్యవసాయము) కలవారైనచో, అరువినై - మహా పాపముయొక్క, పయన్+అతు-ఫలమును, ఉయ్యార్ - అను భవింపరు.

వివ : శ్రీమహాలక్ష్మీశోభిత శ్రీవత్సవక్షా, శ్రీరంగా! ఈ విశా లోర్వీనివాసు లందరును చంపియు, ఏల్చియు లోకు లను పీడించి మహాపాపజాలమున చిక్కుకొన్న వారయినను శ్రియః పతి వగు నిన్ను తమహృదయమున దృఢముగ ధరించిన జాలును. వారి పాతకపర్వతములు పెనుగాలికి ధూమపర్వతములవలె మొద లంట కదలి కూలిపోవును.

41. వానుళా రతియులారా వానవా! ఎన్బ రాకిల్,
తేనులా న్దుళవమాలై శెన్నియా! ఎన్బ రాకిల్,
ఊన మాయినకళ్ శెయ్యు మూనకారకర్ కళేలుమ్,
పోనకమ్ శెయ్ద శేడమ్ తరువరేల్ పునిత మన్రే.

టీక : ఊనమ్ + ఆయినకళ్ - (ఇతరులను) హింసించుట, శెయ్యుమ్-చేసినవారుమాత్రమే గాక, ఊనమ్+కార కర్కళ్+ఏలుమ్-(ఇతరులచే) హింసింపజేయువారైనను, వాను ళార్-బ్రహ్మాదులచేత, అతియల్+అరా-(ఇట్టిదని)తెలిసికొనజాలని, వానవా-పరమపదవాసా, ఎన్బర్+ఆకిల్-అని పలుకువారైనను, తేన్-తేనె, ఉలామ్-స్రవించు, తుళపమ్+మాలై-తులసీమాలను,

శెన్నియా-శిరసున దాల్చినవాడా. ఎన్బర్+ఆకిల్-అని వలుకువారయినను, బోనకమ్+శెయ్త-భోజనము చేసిన, శేడమ్=శేషము (మిగిలినదానిని) తరువర్+ఏల్-ఇచ్చినచో, అన్దే-అపుడే, పునితమ్-(మిక్కిలి) పునీతులు (అగుదురు).

వివ: తాముగా ఇతరులను హింసించుటయేగాక, ఇతరులచే వరులను హింసలకు పాలుచేసిన మహాపాపాత్ములైనను 'బహ్మాదులకు దుర్లభు డగు వరమపదనాథా!' యనియు, 'తేనెలూరు తులసీమాలను శిరస్సున దాల్చినవాడా!' అనియు రంగనాథుని నోరార స్తుతించినచో అట్టివారి భుక్త శేషము భుజించినవారు గూడ నప్పటి కప్పుడే మిగుల పవిత్రు లగుదురు.

42. వళు$_z$తిలా వొళు$_z$కలాత్తు ప్పల శతు ప్పేతిమార్కళ్,
ఇళి$_z$కుల త్తవర్కళేను మెమ్మడియార్కళాకిల్,
తొళు$_z$మినీర్ కొడుమిన్ కొళ్మినెన్దు నిన్నోడు మొక్క,
వళి$_z$వడ వరుళినాయ్బోల్ మతిళ్ తిరువరఙ్గత్తానే!

దీక!— మతిళ్-ప్రాకారములు (గల), తిరువరఙ్గత్తానే-శ్రీరంగశాయీ, ఒళు$_z$కల్-అనాదియైన, ఆయు=పరంపరలో, వళు$_z$తు+ఇలా-దోషము లేనివారై, వలశతువ్వ+ఏతిమార్కళ్-వలు (నాల్గు) చదువులు (వేదములు) అభ్యసించినవారలారా, ఎమ్+అడియార్కళ్+ఆకిల్-మా దాసులు ఆగు వారు, ఇళి$_z$కులమ్+అవర్కళ్+ఏనుమ్-(మిక్కిలి) హీనజన్మము వారైనను, నీర్-మీరు, తొళు$_z$మిన్ - (వారిని) సేవింపుడు, కొడుమిన్+ఎన్దు-(మీరు తెలిసికొన్న విశేషార్థములను వారికి) ఇవ్వండి (ఉపదే

శించుది) అనియు, కొళ్ళన్-(అట్లి వారినుండి) తీసికొనండి, ఎన్ఱు-అనియు. నిన్+ఓడుమ్+ఒక్క-నీకు సమానముగనైనను, వళ్ల-(వారి నారాధించి) సద్గతిని, పద-పడయునట్లు, అరుళి నాయ్-అనుగ్రహించితివి గదా!

విప ! సప్తప్రాకారపరివృత శ్రీరంగమున ఆశ్రితరక్షానిమిత్తమై శయనించిన రంగనాథా! "చతుర్ముఖబ్రహ్మసృష్టినుండి గూడ దోషహీనులై చతుర్వేదాధ్యయన మొనర్చిన ద్విజవర్యులారా! మా దాసులు విహీనకులజులైనను వారిని సేవింపుడు. మీకు తెలిసిన విశేషార్థములను వారి కుపదేశింపుడు. వారినుండి జ్ఞాతవ్య విషయములు భక్తితో శుశ్రూషచేసి నేర్చుకొనుడు. నన్నారాధించినట్లే వారిని గూడ నారాధించి సద్గతినందుడు" అని కృపతో అనతిచ్చితివి గదా!

విశే : ఈ విషయమునకు ప్రమాణ మీభగవద్వచనము-

"భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేఽపి వర్తతే
స విప్రేన్ద్రో మునిశ్శ్రీమాన్ స యతి స్స చ పణ్డితః ॥
తస్మై దేయం తతో గ్రాహ్యం స చ పూజ్యో యథా
హ్యహమ్."

ఈ భక్తి అష్టవిధము. ఇది గలవాడు మ్లేచ్ఛుడైనను ఆతడే ద్విజశ్రేష్ఠుడు, యతి, పండితుడు. ఆతనికి మంచి విషయములు నేర్పి ఆతనినుండి వినవలెను. నావలెనే అట్టివాడు సైతము పూజ్యుడే సుడీ.

విశే ! ఇట్టి భావము గలదే యామళకోవ శ్రీసూక్తి గూడ.

పా॥ కుల న్దాజ్గ శాతికళ్ నాలిలుమ్ కీళ్zళ్zన్దు-ఎ త్తనై
నలన్దా నిలాత శణ్డాళర్ శణ్డాళర్క శాకిలుమ్
వల న్దాజ్గ శక్కర త్తణ్డల్ మణివణ్ణర్ క్కాళెన్నుళ్
కలన్దా రడియార్ త మ్మడియా రెమ్మడికళే॥

—తిరువాయ్మొళ్z

పై పాశురమున కనువాద మీ మధురకవితలో గాంతము -

కులముల్నాల్గింటికంటె హీను లవివేకుల్ చండచండాలకా
తులవారైన సుదర్శనాంచితభుజున్ ద్యోతేంద్ర నీలాంగుదా
సులమంచున్ మదినమ్మిరేని అందాసుల్వారి సేవించుదా
సులనున్ వారలదాసులున్ మనకు పూజ్యుల్ స్వాములున్
నిచ్చలున్.

4౩. అమరవోరజ్గ మాఱుమ్ వేత మోర్నాన్గు మోతి,
తమర్కళిల్ తలైవరాయ శాతియ న్దణర్కళేమమ్,
నుమర్కళై ప్పళ్zప్పరాకిల్ నొడిప్పతో రళవిల్, అజ్గే
అవర్కళ్ తామ్పులై యర్పోలు మరజ్గమానకరుళానే.

టీక! అరజ్గమానకరుళానే-శ్రీరంగధామా, ఓర్-ఒక(అపమాన
మగు), అజ్గమ్+ఆరుమ్-వేదాంగములారును, ఓర్-
అద్వితీయమగు, వేదమ్-వేదములు, నాన్గుమ్-నాలుగును, అమర
-శ్రద్ధగా, ఓతి-అధ్యయనము చేసి, తమర్కళిల్ - దాసులలో,
తలవర్+ఆయ - శ్రేష్ఠులైన, శాతియమ్తణర్కళ్+ఏమమ్ -
బ్రాహ్మణజాతిలో ప్రభవించినవారైనను, నుమర్కళై -మీభక్తు

లను, పళ్ళివ్వర్+ఆకిల్-(వారిజన్మవృత్తాదులను చూచి) నిందించి నచో, అజ్జే-అచటనే, నొడివ్వతు+ఓరు+అళవిల్ - ఆ క్షణముననే, అవర్‌కళ్‌తామ్-వారే, పులై యర్‌పోలుమ్-చండాలురను పోలు దురు (చండాలురే అగుదురు).

వివ: శ్రీరంగధామా! ఋగ్యజుస్సామాత్మక మగు చతుర్వేద ములను, శిక్షావ్యాకరణచ్ఛందోనిరుక్త జ్యోతిషరూప షడంగములను సంపూర్ణముగ నేర్చి త్వద్దాసవర్గశ్రేష్ఠులైన, ద్విజవరులైనను దేవరవారి భక్తులను వారి జన్మవృత్తాదులను దూషించినచో అక్కడనే ఆ క్షణముననే వారు కర్మచండాలు రయి పోవుదురు.

44 పెణ్ణులామ్ శడై యినానుమ్ పిరమను మున్నై క్కాణ్బాన్,
ఎణ్ణిలా వూళ్ళియూళ్ళి తవమ్ శెయ్‌తార్ వెళ్గి నిఱ్ప,
విణ్ణుళార్ వియప్ప వన్దు ఆనై క్కన్ఱరుళై యీన్ద,
కణ్ణరా(య్)ఉన్నై యెన్నో కళై కణా క్కరుతుమాఱే.

టీక: పెణ్ - స్త్రీ(యైన గంగాదేవి), ఉలామ్-సంచరించు, శడై యినానుమ్-జడలు గల రుద్రుడును, పిరమనుమ్-బ్రహ్మయు, ఉన్నై - (సర్వేశ్వరుని) నిన్ను, కాణ్బాన్-నిరూపించుటకు, ఎణ్+ఇలా-లెక్కింప నశక్య మయిన, ఊళ్ళి+ఊళ్ళి-అనేక కల్పములు, తవమ్+శెయ్‌తార్-తపము చేసినవారు, వెళ్గి-లజ్జ చెంది, నిఱ్ప-నిలచి యుండగా, విణ్ణుళార్-నిత్యసూరులు, వియప్ప-ఆశ్చర్యపడునట్లు, వన్దు-ఇచటకువచ్చి, ఆనైక్కు-గజేంద్రాళ్వారునకు, అన్ఱు - (అ)నాడు, అరుళై యీన్ద - కటాక్షించి యిచ్చిన, కణ్+ఉణా-దయావిహీనుడా, ఉన్నై-(ఇట్టి)నిన్ను,

కళై కణా-రక్షకముగా, కరుతుమ్+ఆఱు-తలచువిధము, ఎన్నే-ఎట్లు?

వివ: గంగను జడలను శిరస్సున దాల్చిన రుద్రుడును, చతుర్ముఖ బ్రహ్మయును సైతము అనేక కల్పములు తపమాచరించియు నిన్ను కనలేక లజ్జించి యుండగా, పరమపదమున నీ సన్నిధిని నివసించు నిత్యసూరులు గూడ నచ్చెరువందునట్లు ఈ భూలోకమునకు తక్షణమే దిగివచ్చి తిర్యగ్జాతి యని యైన చూడక గజేంద్రుని రక్షించినావుగదా. అట్టి నీవు దాసు నింతవరకు కనికరింపవైతివే! ఆశ్రితపక్షపాతి వగు నిన్ను నమ్మి మోసపోయినానుగదా!!!

45. వళవెళ్కుమ్ తవళ మాడ మతురై మానకరమ్తన్నుళ్,
కవళమాల్ యానై కొన్ఱ కణ్ణనై అరఙ్గమాలై,
తుళవత్తొణ్డాయ తొల్ శీర్ త్తొణ్డరడిప్పొడికొల్,
ఇళైయ పున్కవితై యేలు మెన్పిరా ర్కినియవాఱే.

టీక:— వళవెళ్కుమ్-మిక్కిలి అందము గల, తవళమ్-ధవళమైన (తెల్లని), మాడమ్ - మేడలు గల, మతురై మానకరమ్ తన్నుళ్ - మధురానగరమున, కవళమ్-మదించిన, మాల్-గొప్ప, యానై = (కువలయాపీడ) గజమును, కొన్ఱ-చంపిన, కణ్ణనై - ఆశ్రితసులభు డగు కృష్ణుడైన, అరఙ్గమ్+మాలై -ఆశ్రితవ్యామోహము గల శ్రీరంగని, తుళవమ్+తొణ్డాయ-తిరుతుళాయ్ ఆళ్వారుకు దాస్యము చేయువారై, తొల్-అనాది (స్వాభావిక మగు భగవత్ శేషత్వముయొక్క), శీర్-ఎల్లయందుండు, తొణ్డర్+అడి+పొడి-భక్తాంఘ్రిరేణువు, కొల్-సాధించిన

(ఈ తిరుమాల అను ప్రబంధము), ఇశై యి-చిన్న చిన్న పదము లతో, పున్ - దుష్టమయిన, కవిశై +ఏలుమ్ - కవిత్వముగం దైనను, ఎన్+పిఱార్కు- నాకుపకారకు (శ్రీరంగనాథు) నకు, ఇనియ+ఆశే-ఇంపుగా నుండుట ఏమాశ్చర్యము!

వివ: మిగుల తెల్లని మేడలతో మిద్దెలతో ముద్దు లొలుకు ఉత్తర మధురానగరిలో తమ్ము చంపవచ్చిన కువలయా పీడమును చంపిన ఆశ్రితసులభుడు గదా శ్రీకృష్ణపరమాత్మ! ఆ స్వామియే శ్రీరంగమున ఆశ్రితవ్యామోహియై యవతరించి యున్నాడు. ఆ తండ్రికి మాలాకైంకర్యమునకై ఉపయోగించునట్టి తులసీమాల(తిరుత్తుళాయ్‌ఆళ్వాను)కు దాస్యము చేయువారు గదా తొండరడిప్పొడి యాళ్వారులు. తమకు స్వాభావికమగు భగవ చ్ఛేషత్వ కాష్ఠయం దున్న ఆ భక్తాంఘ్రిరేణువు చేతనోజ్జీవనార్థమై అనుగ్రహించిన యీ తిరుమాల దివ్యప్రబంధము అంతి పదములతో దోష భూయిష్ఠ మయినను నా కుపకారకు డగు శ్రీరంగధాముని కింపుగా నుండుటలో నాశ్చర్య మేమి?

అనేక దివ్యప్రబంధములను తేటతెలుగున వ్రాసి "శ్రావ్య కవితా విశారద" యను బిరుదు గడించిన కీ॥ శే॥ శ్రీమాన్ మాడ భూషి గోపాలాచార్యులవారు ఈ చివరిపాశురమునకు చేసిన తెలుగు పేత—

సీ॥ ధవళాతిధవళమై తళతళల్ గులికెడు
సుందరసౌధముల్ సొంపుమీఱఁ
గొనబారుమధురలోఁ గువలయాపీడమున్
గిటడంచిన చిన్ని కృష్ణదేవుఁ

తొలుపొరు పిరులీను తులసిమాల ధరించి
        శ్రీరంగమందుండు శ్రీశుఁ గొలిచి
తీరంపు భక్తితో తొండరడిప్పొడి
        యగు నేను జేసిన యద్ది కవిత

వ్యల్పపదముల నిండిన శైలి గలది
దోషముల్గల వెన్నియో, దోషములను
గణనసేయక మన్నించి గణ్యమైన
కవితగా నెంచె నాయప్ప కరుణ నెంతొ।

తొణ్డరడిప్పొడి ఆళ్వారుల శ్రీచరణములే శరణము.

శ్రీమతే రామానుజాయ నమః

# అమలనాదిపిరాన్

## తనియన్లు

### కర్త: పెరియనమ్బి

శ్లో॥ ఆపాదచూడ మనుభూయ హరిం శయానమ్
మధ్యే కవేరదుహితు ర్ముదితా న్తరాత్మా
అద్రష్టృతాం నయనయో ర్విషయాంతరాణాం
యో నిశ్చికాయ మనవై మునివాహన న్తమ్.

టీక: కవేరదుహితుః-కవేరమహర్షిపుత్రిక యగు కావేరి (నది) యొక్క, మధ్యే - నడుమ, శయానమ్ - శయనించి యుండెడు, హరిమ్-శ్రీరంగని, ఆపాదచూడమ్-పాదాదికేశాంతముగ, అనుభూయ-అనుభవించి, ముదిత + అంతరాత్మా-సంతోషించిన మనస్సు గలవారై, నయనయోః-కన్నులకు, విషయ + అంతరాణాం-అన్యవిషయములలో, అద్రష్టృతాం - చూపులేమిని, యః - ఎవరు, నిశ్చికాయ - నిశ్చయించుకొనిరో, తం-ఆ, మునివాహనమ్-లోకసారంగమహామునిని వాహనముగా గలిగిన వారిని (తిరుప్పాణాళ్వారులను), మనవై - సేవించుచున్నాను.

వివ: ఉభయకావేరీమధ్యమున శయనించి యున్న శ్రీరంగనాథుని దివ్యమంగళవిగ్రహమును పాదాదికేశాంతముగ వర్ణించి అనుభవించిన తిరుప్పాణాళ్వారులు ఇతరవిషయములనుండి తమదృష్టిని మరలించుకొనిరి. లోకసారంగమహామునీంద్రుని భుజ

వ్కంధాధిరూఢులై శ్రీరంగనాథుని సేవింప వెడలిన ఆ యాళ్వారు లను సేవించుచున్నాను.

పా. కాట్టవే కణ్డ పాతమ్ కమలనల్లాడై యున్ది,
తేట్టరు ముతరవన్దమ్ తిరుమార్వుకణ్డమ్ శెవ్వాయ్,
వాట్టామిల్ కణ్గళ్ మేని మునియేతిత్తని పుకున్దు,
పాట్టినాల్ కణ్డు వాళ్న్దమ్ పాణర్ తాళ్ పరవినోమే.

టీక: కాట్టవే-(ముని భుజములపై నెక్కించుకొని తెచ్చి) చూప గానే, కణ్డ-సేవించిన, కమలపాతమ్-పాదారవిందము లను, నల్+ఆడై-మంచిపీతాంబరమును, ఉన్ది-నాభియందు, తేట్టరు-అమూల్యమైన, ఉతరవన్దమ్-(బంగారు) వట్టెల మొల త్రాడిని, తిరుమార్వు=లక్ష్మీదేవికి కేళీగృహ మగు రొమ్మును, కణ్డమ్-కంఠమును, శెమ్+వాయ్-ఎఱ్ఱనిఅధరమును, వాట్టమ్ +ఇల్-వాడిపోవుట లేని, కణ్కళ్-కన్నులును, మేని=(ఆద్ది సౌందర్యముగల) మేని (దివ్యమంగళవిగ్రహము)తో, ముని+ ఏతి-లోకసారంగమహామునిని ఆరోహించి, తని-ఒంటరిగా, పుకున్దు -(లోన) ప్రవేశించి, పాట్టినాల్-ద్రవిడపాశురములచే, కణ్డు- (మనోనేత్రముతో)చూచి, వాళ్న్దమ్-అనుభవించునట్టి, పాణర్- తిరుప్పాణాళ్వారులయొక్క, తాళ్-శ్రీచరణములను, పరవినోమ్= స్తోత్రము చేసినవార మైనాము.

వివ: శ్రీలోకసారంగమహాముని తిరుప్పాణాళ్వారులను భుజ ములపై నెక్కించుకొని శ్రీరంగనాథునివద్దకు కొంపో యెను. అపుడు వారు స్వామివారి పాదారవిందములను, పట్టుపుట్ట మును, బ్రహ్మ కుత్పత్తిస్థానమగు నాభికమలమును, రత్నఖచిత

మగు బంగారువట్టిమొలత్రాటిని, లక్ష్మీదేవి నివసించు వక్షస్థ్సలమును, కంఠమును, ప్రవాళాధరమును, అమ్లానకమలనేత్రములను, తనివితీర సేవించిరి. ఇట్టి సుందరదివ్యమంగళవిగ్రహమును ఏకాంతమున అనుభవించి యుజ్జీవించు తిరుప్పాణాళ్వారుల శ్రీచరణములకు సాష్టాంగ దండప్రణామముల నాచరించినాము.

1. అమల నాతిపిరా నడియా ర్క్కెన్నై యాట్పడుత్త
విమలన్, విణ్ణవర్‌కోన్ విరైయార్ పొళిల్ వేఙ్గడవన్,
నిమలన్ నిన్మలన్ నీతివానవన్ నీళ్ మతిళరఙ్గత్తమ్మాన్, తిరు
క్కమలపాతమ్ వన్దెన్‌కణ్ణినుళ్ళన వొక్కిన్ఱతే.

టీక: అమలన్-పరిశుద్ధుడై, ఆతి-(జగత్తుకు) ఆదియై, పిరాన్ (నాకు) ఉపకారకుడై, ఎన్నై-(సంసారపంకమగ్నుడ నగు) నన్ను, అడియార్‌క్కు-తనదాసులకు, ఆళ్‌పడుత్త-దాసభూతునిగా చేసిన, విమలన్-దోషరహితుడు, విణ్ణవర్-నిత్యసూరులకు, విరైయార్-సురభిళమైన, పొళిల్-తోటలు గల, వేఙ్గడవన్-తిరువతి పర్వతనివాసిగా నున్నాడు; కోన్-స్వామియును, నిమలన్-నిర్మలుడును, నిన్మలన్-హేయగుణరహితుడును, నీతివానవన్-శేషశేషిభావము గల పరమపదమున నివసించువాడును, నీళ్-పొడవైన, మతిళ్-ప్రాకారములు గల, అరఙ్గత్తు-శ్రీరంగధామమున పరుండియుండు, అమ్మాన్-సర్వస్వామియు అగు రంగనాథునియొక్క, తిరు-లక్ష్మీదేవిచే ఒత్తదగిన, కమలపాతమ్-కమలములవంటి శ్రీచరణములు, వన్దు-వచ్చి, ఎన్‌కణ్ణినుళ్ళన-నా నేత్రవిషయముగా, ఒక్కిన్ఱతే-సమానముగా నున్నవే.

వివ: దోషరహితుడును, జగదాదియు, నాకుపకారియు నగు స్వామి సంసారపాగురాబద్ధుడ నగు నన్ను తన యవ్యాజ

అయు = అగొప్ప పైన, కణ్‌కళ్ = నేత్రములు, ఎన్నై = (శిలా హృదయుడగు) నన్ను, పేతమై=వశవర్తిగా, శెయ్‌తన = చేసి కొనెను.

వివ: వరబలగర్వతో కంఠకావరముతో ప్రహ్లాదుని హింసింప సిద్ధమైవ హిరణ్యకశిపుని చీల్చి చెండాడినాడు గదా నా స్వామి. బ్రహ్మాదులకు సైతము వాఙ్మనసాఽగోచరు డగు నాయాది పురుషుడు తానే ముందుకు వచ్చి సర్వులకు నుపకారమే చేయు చుండును. అట్టివాడు భక్తులను వెంటనే రక్షించుటకె శ్రీరంగమున నవతరించి శయనించి యున్నాడు. అట్టి నా రంగవతి ముఖమండల మందలి ఆకర్ణాంతవ్యాప్తమైన విశాల రక్తనేత్రములు కఠినచిత్తు డగు నన్ను తన వక్షమునకు త్రిప్పుకొన్నవి.

9. ఆలమామరత్తి నిలై మేలొరు పాలకనాయ్,
ఞాల మేళ్ముణ్డా నరఙ్గత్తరవి ననై యాన్,
కోల మామణియారముమ్ ముత్తుత్తామము ముడివిల్లతోరె
శిల్,
నీలమేని యయ్యో నిఱై కొణ్డ తెన్నెఞ్జినై యే.

టీక: మా=గొప్ప, ఆలమరత్తిన్=మఱ్ఱిచెట్టుయొక్క, ఇలై మేల్=ఆకుమీద, ఒరు=ఒక, పాలకన్+అయ్ = బాల కుడై, ఞాలమ్=లోకములు, ఏళ్మ్=ఏడును, ఉణ్డాన్=భుజించి (దాచికొన్న), అరఙ్గత్తు=శ్రీరంగమున, అరవిన్+అణై యాన్ = ఆదిశేషునిపై పవ్వళించియున్న స్వామివారి, కోలమ్=అందమై, మా=గొప్ప, మణి=రత్నములతో (ఖచితమైన), ఆరముమ్=హార

ముమ, ముత్తు + తామముమ్-ముక్తాదామమును, ముడివు - ముగింపు, ఇల్ల త-లేని, ఓర్-ఒక, ఎళిల్-సౌందర్యము గల, నీలమ్+మేని-నీలవర్ణ మగు శరీరశోభ, ఎన్+నెఞ్జినై యే-నా మనస్సులోని, నిఱై -శక్తిని, కొణ్డతు-వశపఱచుకొన్నది, అయ్యో-ఎంత యద్భుతము!

వివ! ఒక మఱ్ఱియాకుమీద పసిబిడ్డడై జగత్తు నంతయు ప్రళయమువేళయందు తన చిరుబొజ్జ నిడుకొన్న బాల కృష్ణుడే-శ్రీరంగమున అనంతశాయియై యున్నాడు. ఆ స్వామి రత్నఖచిత రమ్యహారమును, ముత్యాలపేరును, నీలఘనాభశరీర కాంతియు నామనస్సులోని గాంభీర్యమును హరించినవి సుడీ! ఇక నేనేమి సేయగలను!

10. కొణ్డల్వణ్ణనై క్కోవలనాయ్ వెణ్ణె
యుణ్డ వాయ, నెన్నుళ్ళజ్గవర్న్దానై
అణ్డర్కో నణియరఙ్గ, నెన్నముతనై
క్కణ్డ కణ్గళ్ మత్తొన్ఱినై క్కాణావే.

టీక:— కొణ్డల్-(జలపూర్ణ) మేఘము వంటి, వణ్ణనై = దేహ వర్ణము గలిగి కోవలన్+ఆయ్ - గోపాలుడై, వెణ్ణె-వెన్నను, ఉణ్డ-ఆరగించిన, వాయన్-ప్రవాళాధరుడును, ఎన్-నాయొక్క, ఉళ్ళమ్-పుల్లముమ, కవర్న్దానై-అపహరించినవాడును, అణ్డర్కోన్=అండాంతర్వర్తియగు ఆత్మవర్గములకు నిర్వాహకుడు నుఐ, అణి-ప్రపంచమున కాభరణ మగు, అరఙ్గన్-శ్రీరంగమున వరుండియుండు, ఎన్+అముతనై -నాకు అమృతమువంటివానిని,

కణ్ణ-కన్న (సేవింపగల్గిన), కణ్ కళ్ - (నా) కన్నులు, మత్తు+ ఒన్ఱినై-వేరొకదానిని, కాణా వే=కనలేవు.

వివ: నా ప్రభువు నీలఘనాభుడు, గొల్లకులమున బుట్టి వెన్న తినుటనే పనిగా పెట్టుకొన్నవాడు. సమర్థులు యువతులునైన స్త్రీలను మాత్రమే నమ్మిన నా హృదయమును దొంగిలించినవాడు, సకల బ్రహ్మాండములకును నిర్వాహకుడు, జగత్తునకాభరణమైన శ్రీరంగ దివ్యక్షేత్రమున శయనించువాడు. ఎంత త్రావినను తృప్తి గల్గింప జాలని యమృతమువలె భోగ్యుడైన యట్టి శ్రీరంగనాథుని దర్శిం చిన నా నేత్రము లితర విషయముల నెంతమాత్రము చూడవు. ఇది నిశ్చయము.

తిరుప్పాణాళ్వార్ తిరువడిగళే శరణమ్.

తిరుప్పాణాళ్వారుల శ్రీచరణములే శరణము.

శ్రీమతే రామానుజాయ నమః

# కణ్ణినుణ్ శిఱుత్తాంబు

## తనియన్లు

## కర్తః (రంగ) నాథముని

శ్లో॥ అవిదితవిషయాన్తర శ్శఠారే
రుపనిషదా ముపగానమాత్రభోగః,
అపిచ గుణవశా త్తదేక శేషీ.
మధురకవి ర్హృదయే, మమావిరస్తు।

టీక 1— అవిదితవిషయాంతరః - ఇతరవిషయముల నెఱుగని వారును, శఠారేః-శఠకోపులను నమ్మాళ్వారులయొక్క, ఉపనిషదామ్-ఉపనిషత్ప్రాయ మగు ప్రబంధములయొక్క, ఉపగాన మాత్ర-దేవగాన మాలాపించుట ఒక్కటే, భోగః-సుఖానుభవముగ గలవారును, అపిచ-మరియును, గుణవశాత్-ఆళ్వారులవాత్స ల్యాది గుణములు స్వాధీన పరచుకొనుటచే, తత్+ఏకశేషీ-వారికే శేషభూతులైన, మధురకవిః-మధురకవి యాళ్వారులు, మమ-నా, హృదయే - హృదయమున, ఆవిః + అస్తు - ఆవిర్భవించి యుందురు గాక।

వివ॥ నమ్మాళ్వారుల ముఖకమలవినిర్గతము లగు తిరువాయ్ మొఴి, తిరువిరుత్తమ్, తిరువాశిరియమ్, పెరియ తిరువన్దాది అను నాలుగు దివ్యప్రబంధములనే సదా గానము చేయుచు, తదితరవిషయముల పొంతబోక, ఆ యాళ్వారుల

కల్యాణగుణవర్ణనైకతత్పరతచే వారికే శేషభూతులగు మధురకవి యాళ్వారులు నాహృదయపీఠమున స్థిరనివాసము చేసికొని యుందురు గాక!

పా॥ వేఱొన్ఱుమ్ నానఱియేన్ వేతమ్ తమిళ్$_z$ శెయ్త
మాఱన్ శఠకోపన్ వణ్కురుకూర్ ఏర్ ఎజ్గళ్
వాళ్$_z$వా మెన్ఱేత్తుమ్ మతురై కవియార్, ఎమ్మై
ఆళ్వారవరే యరణ్.

టీక:— వణ్-ఉదారులు, కురుకు+ఊర్-కురుక యను ఊరుకు అధిపతి యగు, శఠకోపన్-శఠకోపులు అను, వేతమ్-సంస్కృతవేదమును, తమిళ్$_z$-ద్రావిడ (వేద) ముగా, శెయ్త-చేసిన (అనుగ్రహించిన), ఏఱ్-సౌందర్యశ్రీ గల, మాఱన్-మాఱన్ అను పేరుగల ఆళ్వారులు తప్ప, వేఱ్+ఒన్ఱుమ్-వేరొక దానిని, నాన్-నేను, అఱియేన్-ఎరుగను, ఎజ్గళ్-మాకు, వాళ్$_z$వు-సుఖోజ్జీవనము, ఆమ్+ఎన్ఱు (వారే) అగుదురు అని, ఏత్తుమ్-(మాచే) స్తుతింపబడు, మతురై కవియార్-మధురకవి, ఎమ్మై-మనలను, ఆళ్వార్-పాలించువారు, అవరే-వారే, అరణ్-(మాకు) రక్షకులు.

వివ! ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని, అనబడు ఉదారులు నివసించు ఆళ్వార్ తిరునగరికి ప్రభువు నమ్మాళ్వారులు. వారే సంస్కృత వేదమును తమిళము చేసినవారు. మాఱన్ అను నామాంతరమున నొప్పారు ఆ నమ్మాళ్వారులను తప్ప వేరె వరిని నే నెరుగను. ఆ యాళ్వారులే సుఖోజ్జీవన హేతువు అని సదా

స్తుతించుచుండునట్టి వారియంతేవాసి మధురకవి యాళ్వారులు మమ్ము కాపాడుచుందురు. వారే మాకు సర్వవిధ బంధువును.

* * *

1. కణ్ణి నుణ్ శిఱు త్తామ్బినాల్,
కట్టుణ్ణప్పణ్ణియ పెరుమాయ, నెన్నప్పనిల్,
నణ్ణి త్తెన్గురుకూర్‌నమ్బి యెన్ఱక్కాల్,
అణ్ణిక్కుం అముతూఱు మెన్నావుక్కే.

టీక: కణ్ణి-ముళ్ళుగల, నుణ్-సన్నని, శిఱు-చిన్న, తామ్బినాల్-త్రాటితో, కట్టుణ్ణ+పణ్ణియ-(యశోదచే) కట్టబడునట్లు చేసికొనిన, పెరు-గొప్ప, మాయన్-ఆశ్చర్యగుణచేష్టలు గల, ఎన్+అప్పనిల్-నాకు స్వామియగు శ్రియఃపతికంటె, నణ్ణి-ప్రీతితో ఆశ్రయించి, తెన్-దక్షిణమున మన్న, కురుకూర్-కురుకాపురికి, నమ్బిఎన్ఱక్కాల్-ప్రభు వగు నమ్మాళ్వారుల ననుసంధించినచో, ఎన్-నా, నావుక్కే-నాలుకకే, అణ్ణిక్కుమ్-రుచించును, అముతు-అమృతము, ఊఱుమ్-(ఎడతెగక)ఊరు(చుండు)ను.

వివ: శ్రీకృష్ణుడు నిరతిశయాశ్చర్యగుణచేష్టితుడు. కాననే తల్లి యశోద నొకప్పుడు బాధించి కూడ మరొక్కప్పుడామె యెడ దయతలచి ఆమెచేతికి చిక్కినాడు. సన్నని ముళ్ళత్రాటిచే ఆమెచేత బంధింపబడి దామోదరు డని సార్థకనాముడైనాడు. అట్టి దామోదరుని నామముకంటె ఆ స్వామి నామము త్రికరణశుద్ధిగా నమ్మి కీర్తించిన నమ్మాళ్వారుల తిరునామమే నా నాలుకకు రుచించును. ఎడతెగక నా వాక్కున అమృతమూరుచుండును. దక్షిణదిశా

లంకారమై పెలయుచున్న ఆళ్వారుతిరువగరికి నిర్వాహకులు గదా నమ్మాళ్వారులు!

౭. నావినాల్ నవి త్తిన్ప మెయ్‌తినేన్,
మేవినే నవన్పొన్నడి మెయ్మ్మైయే,
తేవు మ త్తఱియేన్ కురుకూర్ నమ్బి,
పావిని న్నిశై పాడి త్తిరివనే.

టీక : నావినాల్-(భగవద్విషయమున నుపకరించు) నాలుకచే, నవిత్తు-స్తుతించి, ఇన్పమ్-(నిరతిశయమగు) ఆనందమును, ఎయ్‌తినేన్-పొందినాను, అవన్-ఆ ఆళ్వారుల, పొన్+అడి=స్పృహణీయ(శ్రీ)చరణములను, మేవినేన్-ఆశ్రయించినాను, మెయ్మ్మైయే-నిజముగనే, మత్తు-ఆళ్వారులు తప్ప వేరొక, తేవు-దేవతను, అఱియేన్-ఎరుగను, కురుకూర్-కురుకాపురికి, నమ్బి-నిర్వహకు (లగు ఆళ్వారు) లను గురించి, పావిన్-పాశురములను, ఇన్-శ్లాఘ్య మెయిన, ఇశై-గానముతో, పాడి-పాడుచు, తిరివన్-తిరుగుచుందును.

విప : ఒకవేళ మనస్సు సహకరింపకపోయినను విషయప్రవణులగు వారిని స్తుతించుట నాకు సహజాత మైపోయినది. మనస్సు కూడ క్రమముగా నావశవర్తియైనది. అహో! ఎట్టి నిరతిశయానందరూప పురుషార్థమును సాధింపగంటిని! ఆళ్వారుల రమ్య శ్రీచరణముల నాశ్రయించి తద్దేఱువు కాగల భాగ్య మందగల్గినాను. నమ్మాళ్వారులు తప్ప వేరు దైవము నెరుగను. కురుకాపురిలో విరాజిల్లియుండు నా యాళ్వారుల శ్రీముఖసూక్తి వినిర్గతమై తదను భవపరీవాహరూప మగు తిరువాయ్‌మొళి యను దివ్యప్రబంధ

మును, వారిని స్తుతించుచు నేను కట్టిన కణ్ణినుణ్ శిఱుత్తాంబున్బను, రాగతాళములతో సదా అనుసంధించుకొనుచు వాదవాదల సంచరించుటయే ఇకమీద నా ధ్యేయము.

౬. తిరితన్దాకిలుమ్ తేవపిరామన్డై
కరియకోల త్తిరువురు కాణ్బన్నాన్,
పెరియ వణ్ కురుగూర్ నకర్ నమ్బి క్కా
ళురియనా, యడియే న్పె త్తనన్మై యే.

టీక: తిరితన్దాకిలుమ్—(దారి తప్పి) తిరుగుచుండి గూద, తేవపిరాన్+ఉడై—నిత్యసూరుల కధిపతి యగు సర్వేశ్వరుని, కరి-ఉ-నీల మేఘమువంటి, తిరు—(శ్రీదేవి) తో కూడిన, ఉరు—రూపమును, నాన్—నేను, కాణ్బన్—సేవింతును, పెరియ—మిగుల, వణ్=ఉదారుడును, కురుకూర్ నకర్—కురుకానగరమునందలి, నమ్బిక్కు—పూర్ణు డైన ఆళ్వారులకు, ఆళ్+ఉరియన్+ఆయ్—శేషభూతుడగు, అడి+ఏన్—ఈ దాసుడు, పెత్త—లభించిన, నన్మై—మంచి (భగవల్లాభము), ఏ—ఎంత ఆశ్చర్య (కర) ము!

వివ: దిగ్భ్రమ చెంది ఆళ్వారులను కొంతసేపు వదలి నిత్యసూరి నిర్వాహకు డగు స్వామివారి నీలఘనశ్యామమై లక్ష్మీసహిత మగు రూపమును సందర్శించు భాగ్యమునకు నోచుకొన్నాను. ఆళ్వారు తిరునగరిలో నవతరించిన నమ్మాళ్వారులు మహోదారులు గదా! వారికి శేషభూతు డగు దాసుడు లభించిన భగవల్లాభ మెంత యాశ్చర్యకరమో యెట్లు వాకొనగలను!

4. నన్మైయాల్ మిక్క నాన్మఱై యాళర్కళ్,
పున్మైయాక క్కరుతువ రాతలిల్,
అన్నైయా యత్తనా యెన్నై యాణ్డిడుమ్
తన్మైయాన్, శఠకోవ నెన్నమ్బియే.

టీక:— నన్మైయాల్-మంచి గుణములచే, మిక్క-మించినట్టి, నాల్+మఱై +ఆళర్కళ్ - చతుర్వేదవిదు లగువారు, (నన్ను) పున్మై+ఆక-నీచముగా, కరుతువర్-తలంతురు, ఆతలిల్-కాన, అన్నైయాయ్-తల్లియై, అత్తనాయ్ - తండ్రియై, ఎన్నై-నన్ను, ఆణ్డిడుమ్-ఏలుకొనునట్టి, తన్మైయాన్-స్వభావము గల, శఠకోవన్-నా దుష్టత్వము పోగొట్టిన ఆళ్వారులు, ఎన్ నమ్బియే-నాకొరతను తీర్చిన పూర్ణులే సుమీ!

వివ: చతుర్వేదవిభాగమునను తదర్థ నిర్ణయమునను వేదవ్యాసుని మించిన సమర్థులు ద్రావిడదేశమున కోకొల్లలు. వారు తమ జ్ఞానపరిపూర్ణతచేత అపకారులకు సహిత ముపకరించు ఆర్జవశీలురు. వారి యెదుట దాసుడు పరమనీచుడు. తల్లియై తండ్రియై సర్వవిధబంధు వైన నమ్మాళ్వారులు దాసుని దౌష్ట్యముమ అజ్ఞానమును పోగొట్టినారు. ఇక నాకేమి కొఱత!

5. నమ్బినేన్ పిఱర్ నన్పొరుళ్ తన్నై యుమ్,
నమ్బినేన్ మడవారై యు మున్నెలామ్,
శెమ్బొ న్మాడ త్తిరుక్కురుగూర్ నమ్బి
క్కన్పనా, యడియేన్ శతిర్త్తేనిన్ఱే.

టీక :- మున్నెలామ్-పూర్వకాల మంతయును, పిఱర్-పరుని (ఈశ్వరుని), నల్-విలక్షణ మైన, పొరుళ్‌తనై యుమ్-(ఆత్మ) వస్తువును, నమ్పినేన్ - (నాదియుని) నమ్మినాను, మడవారై యుమ్-వర స్త్రీలను గూడ, నమ్పినేన్-ఆశించినాను, శెమ్-మేలైన, పొన్-స్వర్ణమయమైన, మాడమ్-మేడలలో (నావ్వు), తిరుక్కురుకూర్-కురుకాపురిలోని, నమ్పిక్కు-ఆళ్వారులకు, అన్బన్+అయ్-శేషభూతుడై, అడియేన్-దాసుడగు నేను, ఇన్ఱే-ఇపుడే, శతిర్‌తేన్-చతురుడ (సర్వసమర్థుడ) నైతిని.

వివ: పూర్వపు నాచిత్తవృత్తిపేరు! ఇప్పటిది వేరు. ఈశ్వరునిదైన ఆత్మవస్తువును లోగడ నాదేయని నమ్మితిని. పతివ్రత లగు వరస్త్రీల సాంగత్యము గూడ కోరుకొంటిని. కాని సువర్ణసుందరసౌధరాజితో విరాజిల్లు కురుకానగరి కధిపతి యగు ఆళ్వారులపై నామనస్సు లగ్న మైనప్పటినుండి నాకు భగవద్విషయప్రావణ్యము పెరుగుచున్నది సుడీ!

6. ఇన్ఱుతొట్టు మెళు$_z$మైయు మెమ్పిరాన్,
నిన్ఱు తన్పుకళ్ $_z$ఏత్త వరుళినాన్,
కున్ఱమాడ త్తిరుక్కురుగూర్ నమ్పి
ఎన్ఱు మెన్నై యికళ్$_z$విలన్ కాణ్మినే.

టీక :— ఇన్ఱుతొట్టుమ్-నేటిమొదలు, ఎళు$_z$మైయుమ్-భవిష్యత్తు అంతయు, ఎమ్పిరాన్ - నాకధిపతి (యాళ్వారులు), నిన్ఱు-(అధ్యవసాయముతో) నిలచి, తన్-తమ, పుకళ్$_z$-కళ్యాణగుణములను, ఏత్త-నేను స్తుతించునట్లు, అరుళినాన్ - అనుగ్రహించినారు, కున్ఱమ్-పర్వతములవంటి, మాడమ్-మేడలు గల, తిరుక్కురుగూర్‌నమ్పి-కురుకాపురాధిపతి, ఎన్ఱుమ్-(ఇక) ఎన్నై

దును, ఎన్నై=నన్ను, ఇకళ్$_z$విలిన్-అనాదరింపరు, కాణ్మినే-కనుడీ।

వివ: "గతం గతమ్।." ఇకమీద ఆళ్వారులు తమ దివ్య మంగళ విగ్రహ కల్యాణగుణములు అనుపదము నేను స్తుతించున ట్లనుగ్రహించినారు. కొండలవంటి మేడలతో నొప్పారు తిరునగరిలో విరాజిల్లి యుండు ఆళ్వారులు ఇక నన్నె ప్పుడును విషయసాగరమున మునుగనీయరు.

7. కణ్డుకొణ్డెన్నై క్కారిమాఱప్పిరాన్,
పణ్డై వల్వినై పాత్తి యరుళినాన్,
ఎణ్డిశైయు మఱియ వియమ్బుకేన్,
ఒణ్డమిళ్$_z$ చ్చడకోప నరుళైయే.

టీక: ఎన్నై-నన్ను, కణ్డుకొణ్డు-కటాక్షించి, కారిమాఱపిరాన్-ఉపకారులగు నమ్మాళ్వారులు, పణ్డై-అనాది యైన, వల్-బలమైన, వినై=పాపములను, పాత్తి-రూపఱజేసి, అరుళినాన్-(తమ్మునుతింప) ననుగ్రహించిరి, ఒణ్-శ్లాఘ్య మయిన, తమిళ్$_z$-ద్రావిడ ప్రబంధ మనుగ్రహించిన, శడకోపన్-ఆళ్వారుల, అరుళైయే-కృపనే, ఎణ్తిశైయుమ్-ఎనిమిది దిక్కుల వారలును, అఱియ-తెలిసికొనునట్లు, ఇయమ్బుకేన్-కీర్తించుచున్నాను.

వివ: విషయభూయిష్ఠుడనైన నన్ను సాత్త్వికు లెవరును అంగీకరింపరు. అట్టి స్థితిలో అవ్యాజకృపతో నమ్మాళ్వారులు నన్ను కటాక్షించినారు. అనాదిసిద్ధమగు నాపాపరాశిని భస్మీపటలము చేసి తమ్ము స్తుతింప నమవగు కవితామధురిమ నా కనుగ్రహించి

నారు. శ్లాఘ్యమైన ద్రవిడప్రబంధముల నొసఁగిచ్చిన ఆ యాళ్వా రుల కృపావిశేషమునే దశ దిశలందును చాటి చెప్పెదను.

8. అరుళ్ కొణ్డాడు మడియువ రిన్బుఱ,
అరుళినా నవ్వరు మఱైయి న్బొరుళ్,
అరుళ్ కొణ్డాయిర మిన్దమిళ్ పాడినాన్,
అరుళ్ కణ్డీ రివ్వులకినిల్ మిక్కతే.

టీక :— అడియవర్-దాసులు, ఇన్బు-ఆనందము, ఉఱ-అతి శయింపగా, అరుళ్-(ఈశ్వరుని) కృపను, కొణ్డాడుమ్-కొనియాడునట్లు, అ+అరు=అపూర్వమైన, మఱైయిన్-వేదము యొక్క, పొరుళ్-సారమును, అరుళినాన్ = అనుగ్రహించినారు. అరుళ్కొణ్డు-(దైవ) కృప నవలంబించి, ఆయిరమ్-వేయి పాశుర ములతో, ఇన్-సరసముగా, తమిళ్-ద్రవిడ వేదము (తిరు వాయ్మొళిని), పాడినాన్-పాడినవారి, అరుళ్-కృప, ఇ+ఉల కినిల్-ఈ లోకమున, మిక్కదే-మిక్కుటమై యుండుటను, కణ్డీర్-చూచితిరా?

విప : భక్తు లానందపరవశు లయి తమ్ము కీర్తించునట్లు అపూర్వమైన వేదగంభీరార్థములను ఆళ్వారులు కృప చేసినారు. సహస్రగాథా పరిమిత మగు శఠకోపవాఙ్మయమును (తిరువాయ్మొళి) దివ్యప్రబంధమును కేవల భగవత్కృపాతి శయముచే రసమహితముగా రచించిన మా యాచార్యులగు ఆళ్వా రుల కృప దిగ్దిగంతములందును వ్యాపించియుండుట గన్నారా?

9. మిక్కవేతియర్ వేత త్తి మట్బొరుళ్,
నిఱ్కప్పాడి యెన్నెఞ్జుళ్ నిఱుత్తినాన్,
తక్కశీర్చ్చడకోప నెన్నమ్బిక్కు,
ఆట్పుక్క కాత లడిమై ప్పయ నన్రే.

టీక :— మిక్క-మించిన, వేతియర్-వైదికుల (ముముక్షువుల) యొక్క, వేత త్తిన్-వేదములందలి, ఉళ్+పొరుళ్-రహస్యార్థములను, నిఱ్క-విశ్వవ్యాప్తముగ స్థిరమై నిలచియుండు నట్లు, పాడి-పాటలుగా పాడి, ఎన్ + నెఞ్జుళ్ = నామనస్సున, నిఱుత్తినాన్-సుప్రతిష్ఠితము చేసినారు, తక్క-తగిన, శీర్-జ్ఞానాది గుణపూర్ణులైన, శఠకోపన్-శఠులపై కోపము చూపువారును, ఎన్-నా, నమ్బిక్కు-ప్రభువు వగు ఆళ్వారులను ఆళ్పుక్క-ఆశ్రయించుటలో గల, కాతల్-ప్రేమ, అడిమై-దాస్యమునకు, పయన్+అన్రే-ప్రయోజనము గాదా।

వివ : బ్రహ్మవిద్యానిపుణులగు ముముక్షువుల ఉపదేశసారమును ప్రవర్తి విషయముగ గానముచేసి ఆళ్వారులు నా హృదయ మంజూషలో స్థిరముగ నిలిపినారు. అజ్ఞుల శాఠ్యము పోగొట్టి విజ్ఞులుగా చేయు నాస్వామి ఆళ్వారులు జ్ఞానశక్త్యాది కల్యాణగుణజలధి; సకలరస సన్నిధి. ఆ యాళ్వారుల శ్రీచరణ నిష్ఠయే దాస్యభావమునకు పరమ ప్రయోజనము గదా।

10. పయన న్రాకిలుమ్ పాజ్గల రాకిలుమ్,
సెయల్ నన్రాక త్తిరుత్తి ప్పణికొళ్వాన్,
కుయిల్ నిన్రార్ పొళిల్శూళ్ కురుకూర్ నమ్బి,
ముయల్కిన్రే నున్తన్ మొయ్కళ ఱ్కన్బైయే.

టీక :— పయన్+అన్ఱు+ఆకిలుమ్ - ప్రయోజనము లేకపోయినను, పాఙ్గలర్-అనుకూలురు కానివారు, ఆకిలుమ్ - అయినను, సెయల్-చేతలు, నన్ఱు+ఆక-చక్కగా అగునట్లు,

తిరుత్తి-(తీర్చి) దిద్ది, పడి-పని (కైంకర్యము), కొళ్వాన్ - చేయించుకొనువాడై, కుయిల్-కోయిలలుగూడ, నిన్రు-(మీవద్ద) నిలచి, ఆర్ - (తిరువాయ్మొళిగానము చేయు), సమృద్ధిగల, పొళిzల్-తోటలతో, శూళ్z=చుట్టుకొనబడియున్న, కురుకూర్-తిరునగరికి, నమ్బి - నిర్వాహకుడవైన స్వామీ! ఉన్దన్-మీ, మొయ్ - శ్లాఘ్యమయిన, కళzఱ్కు - శ్రీచరణములందలి, అన్బైయే-ప్రీతినే, ముయల్కిన్దేన్-కాంక్షించుచున్నాను.

వివ: అప్రయోజకులను, భగవద్విముఖులనుగూడ మీయను ష్ఠానముతో తీర్చిదిద్దగలశక్తి అధ్యవసాయము మీకు గలవు. కోకిలాలాప సుమధురమును, శ్యామలోద్యానరమ్యమును అగు కురుకాపురి ప్రభూ, దేవరకు శ్రీచరణరేణువుగా నగు భాగ్యము నా కనుగ్రహింపుడు.

ఇట నీ శ్లోక మనుసంధేయము—

శ్లో॥ దివి వా భువి వా మమాస్తు వాసో
నరకే వా నరకాంతక ప్రకామమ్,
అవధీరిత శారదారవిందౌ
చరణౌ తే మరణేఽపి చింతయామి.

నరకాంతకుడ వగు నో ముకుందా! నేను దివిమీద నుందనీ, భువిమీద నుండనీ, అథవా నరకమున నుండనీ అందుకు చింతిం పను. శరద్వికసితనవపుండరీకములను రహిమించు నీ చరణ కమలములను మరణ సమయమందుగూడ నేను తలంచుచునే యుందును గాక! అట్టి నన్నితరచింత లెట్లు బాధించును!

11. అన్బన్దన్నై యడైన్దవర్కట్కెల్లా,
మన్బన్, తెన్గురుకూర్ నగర్ నమ్బిక్కు,
అన్బనాయ్ మతురకవి శొన్న శొల్,
నమ్బువార్ పది వైకున్దమ్గాణ్మినే.

టీక:— అన్బన్‌తన్నై-భక్తవత్సలుఁడగు భగవంతుని, అడైన్దవర్ కళ్‌కు+ఎల్లామ్ - ఆశ్రయించినవారందరియందును, అన్బన్-వాత్సల్యముగలవారును, తెన్ - అందమైన, కురుకూర్ నగర్ నమ్బిక్కు-కురుకానగరికి ప్రభువు నగు నమ్మాళ్వారులకు, అన్బన్+ఆయ్-ప్రీతిపాత్రులైన, మతురకవి-మధురకవి యాళ్వారులు, శొన్న=(కృపచే) అనుగ్రహించిన, శొల్=వాక్కు (పాశురము) లను, నమ్బువార్=రక్షకమని నమ్మి (యధ్యవసించి) యుండువారలకు, పది=వాసస్థానము, వైకున్దమ్-వైకుంఠమని, కాణ్మినే-తెలిసికొనుఁడీ।

వివ: ఆశ్రితవత్సలుఁడగు సర్వేశ్వరుని ఆశ్రయించిన వారందరి యెడలను పరమప్రీతి గల నమ్మాళ్వారులు అందమైన కురుకాపురికి ప్రభువు. వారికి దాసానుదాసు లయిన మధురకవి యాళ్వారులు అనుగ్రహించిన యీ పాశురములే రక్షక మను విశ్వాసము గలవారికి పరమపదము ధ్రువము.

సంగీతసాహిత్య కళానిధి శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులవారికణ్ణినుణ్ శిఱుత్తాంబుము మూలానుసారముగ నన్నాదిక్రమమున మృదుమధురముగను సులభసుందరముగను తెనిగించినారు. ఈ చివరి పాశురమునకు వారి యనువాద మిది-

వ॥ ప్రీతి హరిగొల్చుచుండువారివయి నెంతొ
వత్సలుండయి కురుకాధిపతికి దాను
దై మధురకవి చెప్పిన యర్థములను
నమ్మువారికి వరమువదమ్ము వదము॥

మతురై కవిఆళ్వార్ తిరువడికళే శరణమ్.

మధురకవి ఆళ్వారుల శ్రీచరణములే శరణము.

T.T.D. Religious Publications Series No. : 373
Price : Rs. 20/-

Printed and Published by Sri K.V.Ramanachary, I.A.S., Executive Officer, T.T.Devasthanams, Tirupati and printed at T.T.D. Press, Tirupati.